ANDHRA BHOOMI Phone: Editorial — 74085
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * * Regd. A-369

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

సంపుటి 7 : సంచిక 7 ★ సికిందరాబాద్ 7-10-1966 శుక్రవారం ★ 6 పేజీలు: 8 పైసలు

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

బ్యాలయిల్ 249 చెం.మీ. వరకు	చెం.మీ. 16	1-00
కాంట్రాక్టు 250 చెం.మీ. 12 నెలలకు	...	1-20
కంపెనీ, పెండ్లు, కోర్టు నోటీసులు చెం.మీ	...	2-40
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు చెం.మీ.	...	1-60

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికిందరాబాద్ (ఆం. శ్రీ.)

ఆంధ్రభూమి చందా రేట్లు

	పబ్లిషర్ ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	33-00	38-00	40-00
అర సంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

డెహరాడూన్, కిరారీలలో విద్యార్థులపై పోలీసు కాల్పులు

ఇద్దరిమృతి: సంఘర్షణలో 12 మందికి గాయాలు: ఇటావా, ఫిరోజాబాద్ రైలు స్టేషన్లపై దాడి

కఠిన చర్యలు గైకొనాలని యు. పి. మంత్రివర్గ నిర్ణయం

లక్నో, అక్టోబర్ 6 [యు. ఎన్. ఐ]

ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గం నేడు విద్యార్థుల ఆందోళనపై చర్చించి, శాంతికి భంగం కలిగించేవారందరిపై కఠిన చర్యలు గైకొనాలని నిర్ణయించింది.

విద్యార్థుల అరాజకచర్యలు దౌర్జన్య కాండ కొన్ని సమ వ్యతిరేకశక్తులు, ప్రజాస్వామ్య వ్యతిరేకులు ప్రత్యేకించి అతివాద కమ్యూనిస్టుల ఎత్తుగడల ఫలితమేనని అధికార ప్రతినిధి అన్నారు.

ప్రభుత్వంవర పాఠ్యాధారాలేమైనా ఉన్నాయా అని ప్రశ్నించగా, అదంతా న్యాయస్థానంలో నివేదించటం జరుగుతుందని, పోలీసు దౌర్జన్యం, రైలు సేవ్వపై దాడులు ఒక క్రమపద్ధతిలో నిర్ణీత పథకం ప్రకారం జరుగుతుండటం గమనార్హం అని ఆయన అన్నారు.

విద్యార్థులకు నందా హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబరు 6 (యు ఎన్ ఐ)

విద్యార్థులు ఇబ్బందుల నివారణకు శాంతియుత పద్ధతులు అవలంబించవలసిందిగా కేంద్ర హోంమంత్రి శ్రీ నందా ఉద్బోధించారు.

ఆందోళనా పద్ధతి పోనికరమని శ్రీ నందా అన్నారు.

విద్యార్థుల సమస్యలను వాటి పరిష్కారమార్గాలను చర్చించేందుకై ఈ నెల 16న వైస్ ఛాన్సిలర్ల సమావేశం ఏర్పాటుచేస్తున్నట్లు శ్రీ నందా వారికి వివరించారు.

ఈ ప్రతినిధివర్గంలో ఢిల్లీ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం అఖిలభారత యువజన ఫెడరేషన్, పోలిటికల్ యూత్ లీగ్ ప్రతినిధులున్నారు.

లక్నో, అక్టోబర్ 6 [యు. ఎన్. ఐ, పి.టి.ఐ]

దౌర్జన్య చర్యలకు పూనుకొన్న విద్యార్థి సమూహాలను చెదరగొట్టడానికై డెహరాడూన్, కిరారీపట్టణాలలో పోలీసులు నేడు కాల్పులు జరిపారు.

డెహ్రాడూన్ కాల్పులలో ఇద్దరు మరణించారని సమాచారంలో మరి 12 మంది గాయపడారని తెలుస్తున్నది.

దౌర్జన్యానికి దిగిన విద్యార్థులు ఉత్తరప్రదేశ్ పశ్చిమ జిల్లాలలో మీరూరు అండలను, పోటలో రైలు స్టేషన్ పై దాడులు జరపడం, రైలు రికార్డులు లూట్ చేయడానికి యత్నించడం ప్రభుత్వ ఆస్తులకు ఇతర ఆస్తులకు నష్టం కలిగించడం వంటి చర్యలకు పాల్పడ్డారని ఇక్కడికి అందిన వార్తలను బట్టి తెలుస్తుంది.

ఇంతవరకు పట్టణాలకు మాత్రమే పరిమితమై ఉన్న ఈ మూకఉన్మాది దౌర్జన్యచర్యలు ఇప్పుడు పట్టణ శివార్లలో పాటు పలు ప్రాంతాలకు కూడా విస్తరిస్తున్నాయి.

ఈరోజు రైల్వేలోని లక్నో-ఇటావా స్టేషన్ సమీపాన అంబ్లేస్ సమీపంలోని ఉత్తరపూర్ స్టేషన్ వద్ద సమీపంలోని పూరన్‌పూర్ స్టేషన్లపై విద్యార్థులు దాడి చేసి రాళ్ళు రువ్వి సిగ్నల్ వ్యవస్థలకు ఇతర ఆస్తులకు నష్టం కలిగించారు. ఇటావా స్టేషన్‌లో 250 రూపాయల నగదు మొత్తాన్ని ఎత్తుకొనిపోయారు కూడా.

ఫిరోజాబాద్, తుండా లైన్‌లోని రెండు రైల్వే స్టేషన్లు, ఎటావా జిల్లాలో రెండు రైల్వే స్టేషన్లపైన కూడా దాడి చేశారు.

తుండా-ఫిరోజాబాద్ మధ్యకల ఫిరోజాబాద్ రైల్వే స్టేషన్‌లో జనం కేటి ఉద్యమం బుకింగ్ ఆఫీసును లూట్ చేశారు. రైల్వే టెలిఫోన్లను, సాధారణ టెలిఫోన్లను కోసివేశారు, స్టేషన్ రికార్డులను తగులబెట్టారు.

మంగళవారం నాడు నజీబ్‌గంజ్ తహసీలులో జరిగిన సమావేశంలో పోలీసులు అల్లరిచర్యలకు దిగిన విద్యార్థులను చెదరగొట్టడానికి యత్నించడంలో పోలీసులు 10 రౌండు కాల్పులు జరిపినట్టు అర్యంగా అందిన వార్తనుబట్టి తెలుస్తున్నది. విద్యార్థులు ఇక్కడి పోటిపైన్ పరిశ్రమ ఆఫీసు తగులబెట్టినట్టు. కాలాకు నిప్పు టిచడానికి యత్నించినట్టు, రైలు రికార్డులూ టేసారుమని చెదరి చిన్నట్టు తెలుస్తున్నది.

అస్వంత్‌నగర్, కాంతనివా రైల్వే

(మిగతా 6వ పేజీలో)

ఆలేరులో హైస్కూల్ విద్యార్థుల హర్తాళ్

(ఆంధ్రభూమి విలేకరి)

భువనగిరి అక్టోబరు 6

భువనగిరి తాలూకాలోని ఆలేరు గ్రామంలో ఉన్న పబ్లిక్ హైస్కూల్ విద్యార్థులు నిన్న హర్తాళ్ జరిపారు.

పాఠశాల గేటు కుర్చీలు తెచ్చి అడ్డగించి నిరసన కలిగించారు. వచ్చే వెళ్ళే బస్సులు రైళ్ళపైన రాళ్లు విసిరారు. సినిమా హాలులో బలవంతంగా ప్రవేశించి అల్లరి చేశారు. ఈ వార్త తెలియగానే జిల్లా పోలీసు రిజర్వ్ దళాలు వచ్చారు. ఇప్పుడు పాఠశాల చుట్టూ రైలు స్టేషన్, సినిమా హాలువద్ద పోలీసులు కాపలా కాస్తున్నారు.

ప్రస్తుతమున్న హెడ్ మాస్టర్‌ను బదిలీ చేయాలని ఇంగ్లీషు సెక్షన్ లోని ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ విద్యార్థులు ఈ ఉద్యమం ప్రారంభించారు. నిన్న నేడు ఉద్రిక్త పరిస్థితి ఉన్నది.

పాఠశాలకు ఇవ్వబడిన పాఠాలు ప్రధానోపాధ్యాయుడు అమ్ముకున్నాడని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

బీహార్‌లో కొత్త ప్రాంతాలకు ఉద్యమం వ్యాప్తి

పాట్నా అక్టోబరు 6 (యు.ఎన్.ఐ)

బిహార్ రాష్ట్రంలో విద్యార్థుల ఆందోళన నేడు పోటా భాగల్పూర్ ప్రాంతానికి వ్యాపించింది.

హజారీబాగ్‌లో ఉన్న ముఖ్యమంత్రి శ్రీ సాహే అయన కుమారుడు శ్రీ రామేశ్వర్ ప్రసాద్‌ల ఇళ్ళపై ప్రదర్శకులు రాళ్ళు విసిరి కర్రలతో పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేశారు.

10 నుంచి 15 మంది దాకా పోలీసులు గాయపడ్డారు.

దర్భాంగా, భాగల్పూర్‌లలో కూడా నేడు కల్లోలాలు చెలరేగినాయి.

దర్భాంగాలో విద్యార్థులు ఒక నిరసన ఊరేగింపు పోలీసులు కిడ్నాపుగురిని అరెస్టు చేశారు పోలీసులు కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంపై దాడిచేసి అరుగురిని అరెస్టు చేశారు.

పాట్నాలో విద్యార్థుల ప్రతినిధివర్గం నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి కిషోరు కొంతి 18 అంశాలతో కూడిన విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించగా పాటుపాటితో పరిశీలించగలమని ఆయన హామీనిచ్చారు.

ధరఖాస్తులపై అభిప్రాయ ప్రకటనకు డి.సి.సి. సమావేశాల ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 6

రామన్న జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ తరపున పోటీ చేయడానికి పార్టీ టికెట్టుకోసమై దరఖాస్తు పెట్టుకున్న అభ్యర్థుల గురించి తమ తమ అభిప్రాయాలు తెలపడానికి జిల్లా కాంగ్రెస్ కార్యవర్గాల సమావేశాలను ఏర్పాటు చేయాలని పి. పి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ శీలం సిద్దారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులకు లేఖలు వ్రాశారు.

పి. సి. సి. కి అందిన దరఖాస్తులన్నిటినీ జిల్లా కాంగ్రెస్ కమిటీలకు పంపుతారని జిల్లా కాంగ్రెస్ కమిటీలు అక్టోబరు 25లోగా తమ అభిప్రాయాలు పంపాలని ఆయన తెలిపారు.

ఆంధ్రలోకూడా భూమి శిస్తురద్దుకై తిమ్మారెడ్డికి పి.సి.సి. సభ్యుల సూచన

హైదరాబాదు, అక్టోబరు 6 (పి.టి.ఐ)

భూమిశిస్తు రద్దుచేయాలని తమిళనాడు కాంగ్రెసు కమిటీచేసిన తీర్మానం పూర్తి సమంజసమైన నిర్ణయమని పి. పి. సి. అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి నిన్న ఇక్కడ వ్యాఖ్యానించారు.

స్వర్గీయ టి. ప్రకాశం ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 10 రూపాయల లోపు పన్నులను రద్దుచేయ నిశ్చయించారని. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తమిళనాడు కాంగ్రెసు కమిటీ అదర్శాన్ని పాటించాలని పి. పి. సి. సభ్యులు కొందరు తనకు సూచించారని శ్రీ తిమ్మారెడ్డి పత్రికా విలేకరులకు చెప్పారు

నాల్గవ ప్రణాళికలో ప్రతియేటా 90 కోట్ల డాలర్ల రుణం

పథకాలతో ముడిపెట్టని విదేశ సహాయంగా లభించగలదని ఆర్థికమంత్రి ఆశాభావం

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 యు.ఎన్.ఐ

రాబోవు పంచవర్ష ప్రణాళిక నాల్గవ సంవత్సరంలో భారత సహాయక బృందం చేతులు పరభాషలకు ముడిపెట్టకుండా 90 కోట్ల డాలర్ల రుణాన్ని ఇవ్వడానికి అంగీకరించారు. ప్రణాళికలో తక్కిన రాబోయేళ్ళలోకూడా కనీసం ఈ మొత్తానికైనా సహాయం లభిస్తుందని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సచిన్ చౌదరి నేడు ఆశాభావాన్ని ప్రకటించారు.

అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాలలో పాల్గొని వాషింగ్టన్ నుండి తిరిగి వచ్చిన ఆర్థిక మంత్రి విలేకరులతో మాట్లాడుతూ మనకు ఇంతకంటే ఆర్థికంగా సహాయం లభించే అవకాశాలు లేవని ఊహించగానాలు చేయడం తప్పేకాగలదన్నారు.

సహాయక బృందం నవంబర్ 8 9 తేదీలలో సమావేశమై నిర్దిష్ట పథకాలకు ఇచ్చే సహాయాన్ని సమీక్షించి నిర్ణయిస్తుందన్నారు.

ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు, అమెరికా ఆర్థిక శాఖ కార్యదర్శి ఫిటిక్ కెనడా ఆర్థిక మంత్రులతో తాను ఇష్టాగోష్ఠి చర్చలు జరిపామని ఆయన అన్నారు.

వార్షిక సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలలో అంతర్జాతీయ ద్రవ్య పరిస్థితి, బ్యాంక్ నిధుల తరుగుదల ముఖ్యమైనవని ఆయన అన్నారు

తమ చర్చలలో సహాయక దేశాలు తమ ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి చెప్పారని ఆయన అన్నారు. సహాయమిచ్చే విషయంలో ఫ్రాన్స్‌కు మరికొన్ని ఇతర దేశాలకు మధ్య భేదాభిప్రాయాలు కూడా ఉన్నాయి.

సహాయక బృందంలో లభించే సహాయానికాలు సన్నగిల్లి వాయా అని విలేకరులు చౌదరిని ప్రశ్నించారు. అలాగేనని వాటుగవ ప్రశ్నకు పెట్టుబడులలో మార్పులు చేస్తారా అనికూడా అడిగారు

ఈయేడాదికి సంబంధించినంత వరకు ఇచ్చిన వాగ్దానానికి అంటే 90 కోట్ల రూపాయల సహాయమిస్తామన్న మాటకు ఎవ్వరూ వెనుకాడటంలేదు. బాకీలను తిరిగి చెల్లించే తేదీలను మార్చే విషయం కూడా కూడా చర్చించినట్టు ఈ ప్రతిపాదనవల్ల వాయుముఖంగా వే ఉన్నట్టు అయన వెల్లడించారు. ఈ విషయంలో కెనడా కాలాతీతంగా వ్యవహరించినదని అన్నారు

బరోడావద్ద నూనెశుద్ధి కర్మాగారం

బరోడా అక్టోబరు 6 (పి.టి.ఐ)

గుజరాత్ మాజీ ఆర్థిక శాఖామంత్రి బరోడా మీటింగ్‌లో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ అక్టోబర్ 18 వ తేదీ నాడు ప్రారంభోత్సవం జరుపుతారు

సంప్రతింపుల సంఘంలో చేరేందానికి రైల్వే పనివారల నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 (పి.టి.ఐ)

రైల్వే పనివారల అఖిల భారత కార్మిక సమ్మెడిపంప్రతింపుల సంఘంలో పాల్గొనడానికి నిశ్చయించుకున్నది. ఆఫీసర్ నిన్న సమావేశమై ఈ నిర్ణయం గైకొన్నది. శ్రీ మడిలెకే కార్యదర్శుకు అధ్యక్షత వహించారు.

స్వామీరామేశ్వరానంద్ మరి 113 మంది సాధువుల అరెస్టు

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 (పిటిఐ)

గోవధను నిషేధించాలని కోరుతూ ప్రధాని గృహముందు ప్రదర్శనజరిపిన జిల్లా మేటు కార్యదర్శి స్వామీరామేశ్వరానంద్ మరి 113 మంది సాధువులను. ఇద్దరు పిల్లలను పోలీసులు నిన్నరాత్రి అరెస్టు చేసారు.

డీన్‌రస్క్‌తో స్వరణ్ సింగ్ చర్చలు

న్యూయార్క్, అక్టోబర్ 6 పి.టి.ఐ

భారత విదేశాంగ మంత్రి స్వరణ్ సింగ్ నిన్న ఇక్కడ అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్‌ను కలుసుకుని గంటసేపు సంభాషణలు జరిపారు.

ముఖ్యంగా వియత్నామ్‌ను గురించి చర్చలు జరిపారు.

కల్లోలాల ప్రేరణకై విద్యార్థి ఉద్యమాల్లోచేరే వారిపై కఠిన చర్యలు

విద్యావేత్తలతో నందా చర్చలలో అంగీకారం

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 (పి.టి.ఐ యు ఎన్.ఐ.)

కల్లోలాలను రెచ్చగొట్టడానికై విద్యార్థుల ఆందోళనోద్యమాలలో చేరుతున్న విద్యార్థేతరులను వేరుచేసి వారిపై చర్యగైకొనాలని కొందరు ప్రముఖ విద్యావేత్తలతో దేశీయాంగ మంత్రి శ్రీ నందా నేడు జరిపిన ఉన్నతాధికార స్థాయి చర్చలలో అంగీకరించటం జరిగింది.

విద్యార్థుల సహేతుకమైన కొన్నిటి పరిశీలించటానికి చాటిని పరిష్కరించటానికి ఒకవ్యవస్థను ఏర్పాటుచేయాలని కూడా ఈచర్చలలో అంగీకరించుట తెలుస్తున్నది

ఢిల్లీ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ యూనివర్సిటి గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ డి. ఎస్. కోఠారి ఎన్.సి.సి మాజీ డైరెక్టర్ మేజర్ జనరల్ విరేంద్రసింగ్ ప్రభృతులతో శ్రీ నందా నేడు గంటసేపు చర్చించారు. ఉత్తర ప్రదేశ్‌లో విద్యార్థుల ఆందోళనలు జరుగుతున్న ప్రదేశాలలో పర్యటనజరిపి ఇటీవలే తిరిగివచ్చిన జనరల్ విరేంద్రసింగ్ "విద్యార్థుల ఆందోళనలు రాజకీయ పార్టీలు ప్రేరేపించినవని" అన్నారు. కమ్యూనిస్టుపార్టీ ఈ ఉద్యమంలో నాటున ఉన్నదని అయనఆరోపించారు.

శ్రీ యశ్పాలు దేశ్‌ముఖ్ కోఠారి విరేంద్రసింగ్‌లతో శ్రీ నందా జరిపిన చర్చలు సఫాగోష్ఠిగా జరిగినవి వారు ముగ్గురు సభ్యులుగా అధికారపూర్వకమైన కమిటి ఏదీ ఏర్పాటు కాలేదని తెలిసింది

విద్యార్థులలో పర్యటిస్తూ అశాంతిని జనిస్తున్నారంటూ విద్యావేత్తలతోను చర్చలు జరిపాలన్న శ్రీ నందా నిర్ణయాన్ని పురస్కరించుకొని ఈ సమావేశాలు జరిగాయి.

పార్టీల ఇబ్బందుల నివారణాధికారి అయిన శ్రీ ఆర్ ఎల్. మెహతా అధ్యక్షత వహించారు. కళాశాలల ఏర్పాటుచేసిన పరిశీలక బృందం ఈ విషయంలో కార్యక్రమాలు రూపొందించినట్టు తెలుస్తున్నది

కాంతిభద్రతల దృష్ట్యా విద్యార్థుల ఆందోళన సమస్యపై రాష్ట్రాల పోలీసు ఆపరేషన్స్ జనరల్‌తో ఈనెల 11న చర్చలు జరిపారని, 16న వైస్ ఛాన్సెలర్ల సమావేశం ఏర్పాటు చేయాలని కూడా శ్రీ నందా సంకల్పించారు.

పేపర్ల నుంచి రేపు తిరిగి వచ్చిన సిమ్మట ప్రధాని ఇందిరాగాంధీ ఈ సమస్యపై మంత్రులతో సమాలోచనలు జరుపుతారు.

విద్యార్థుల శక్తి, ఉత్సాహాలను ఉపయోగకరమైన మార్గాలలో ప్రవేశపెట్టాలనికూడా చర్చించినట్టు తెలుస్తున్నది

విద్యార్థుల ఆందోళన ప్రశాంతి భద్రతకు భంగకరంగా పరిణమించింది. మూడు ఉత్తర రాష్ట్రాలలో జరుగుతున్న ఆందోళనలకు విద్యా విషయిక కారణాలేవీ లేవు. వైస్ ఛాన్సెలర్లు చేయగలిగింది కూడా ఏదీలేదు.

కొన్ని సందర్భాలలో పోలీసుల చర్యలను కొందరుతీవ్రంగా చిత్రించటం, అది ఆందోళనవ్యాప్తికి దారితీయటం జరుగుతున్నదని భావించటం జరిగింది

ఢిల్లీలో విద్యార్థి ఉద్యమాన్ని శ్రీ దేశ్‌ముఖ్ మీడియా పరిష్కారం కాకుండా మిగిలిన సమస్యలు కొన్ని ఉన్నాయని, న్యాయ కళాశాల విద్యార్థుల సమస్య అటిదేనని వివరించారు.

జనరల్ విరేంద్రసింగ్, యు పి. ముఖ్యమంత్రితోను, విద్యార్థి నాయకులతోను తాను జరిపిన చర్చలను వివరించారు.

స్వరణ్‌సింగ్, పీర్జాదా చర్చలు సాగనిస్థితి

విందుకు నూతన వ్యక్తిని ఆహ్వానించిన ఫలితం

వాషింగ్టన్ నుంచి న్యూయార్క్ నుంచి

అక్టోబర్ 6 (పిటిఐ)

విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నిన్న రాత్రి పాక్ విదేశాంగ మంత్రి పీర్జాదాకు ఏర్పాటు చేసిన విందుకు పాకిస్థాన్ వారు కాని భారత-పాకిస్థాన్ సమస్య కాని మరే ఇతర సమస్యలను గురించి గాని చర్చలు జరుగలేదు.

భారత విదేశాంగ మంత్రి ఇటీవల లండన్‌లో ఏర్పాటు చేసిన విందుకు మర్యాద పురస్కరించి పాక్ విదేశాంగ మంత్రి న్యూయార్క్‌లో నిన్న రాత్రి విందు ఏర్పాటు చేశారు

లండన్ విందు సందర్భంలో ఉభయ దేశాల విదేశాంగ మంత్రులు ఏకాంతంగా కూర్చుని మాట్లాడారు. ఆ సందర్భంలో భారత - పాక్ సమస్యల గురించి ఉభయుల మధ్య ఇష్టాగోష్ఠి జరిగింది.

న్యూయార్క్‌లో విందులో పాల్గొనవలసిందిగా పీర్జాదాకు ఆహ్వానం గత బుధవారం వాడు ఆ దినం లండన్‌లో జరిగిన విందులో మరెవ్వరూ ఉండరని సర్దార్ స్వరణ్ సింగ్ అనుకున్నారు. కాని పీర్జాదా నిన్న ఏర్పాటుచేసినవిందులోనూ వియా ఉపస్థితుడు. పాకిస్థాన్ రాయబారికూడా పాల్గొన్నారు.

మూడవవ్యక్తి లేకుండా కాముఖద్దర మాత్రమే కూర్చొనిమాట్లాడాలని కోరినట్టే పీర్జాదా విందులో అట్టి సందర్భం కల్పించనందుకు శ్రీ స్వరణ్ సింగ్ అసంతుష్టినిమాత్రం ప్రకటించలేదు.

మొదటిది!

అనేక విధముల పనామా సిగరెట్

హాయిని గొలిపే, మన్నికమైన పొగ విచ్చుటకు ఏరి కోరిన వర్జీనియా పొగాకులతో మిశ్రమించబడిన పనామా లక్షలాది జనుల ఎన్నికకు మొదటిది.

భారతదేశమంతటా అత్యధికంగా అమ్ముడయే ఆ తరగతి బ్రాండ్‌లలో పనామా యొక్క స్థానము మొదటిది.

అధికమవుతూన్న ప్రజాదరణతో దేశమంతటా రాత్రి పగలు పనామా అందుకున్న స్థానం ముక్కుటికి మొదటిది.

ఈనాడు ప్రాముఖ్యతకు వచ్చిన 20 సిగరెట్లుండే ప్యాకెట్‌ను 20 ఏండ్లకు పైగానే అమలులోకి తెచ్చుటలో పనామా బ్రాండ్ మొదటిది.

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.

GTC/J-651 THE Greaves' Agency.

శాంతియుతంగా కోర్కెల సాధనకు కృషి

విద్యార్థులకు కేంద్ర మంత్రి హాథీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 (యు. ఎన్. ఐ)

విద్యార్థులు దౌర్జన్య చర్యలకు పాల్పడరాదని, శాంతి యుత పద్ధతులలో తమ కోర్కెలను సాధించుకోవాలని కేంద్రహోమ్ శాఖ స్టేట్ మంత్రి శ్రీ జె ఎల్. హాథీ నేడు విజ్ఞప్తిచేసారు.

"విద్యార్థులు - జాతీయ క్రమశిక్షణ" అనే అంశంపై అఖిల ప్రపంచవిద్యార్థి సంఘం ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఆయన పై విధంగా విజ్ఞప్తి చేసారు.

కోర్కెలు న్యాయమైనవి అయినప్పటికీ దౌర్జన్యంవల్ల అవి పరిష్కారంకావు అటివాళ్ళు కాల్పులవల్ల కూడా సమస్య పరిష్కారంకాదని ఆయన అన్నారు. మన దేశంలో విద్యార్థులు సహజంగా సద్వర్తనులు మామూలుగా తమ చదువేదో తాము చూసుకుపోతూ ఉంటారు. కానీ బహుకొద్దిమంది కల్పించిన ప్రక్షుభ్ధ అల్లరివల్ల సహజమైన ఆ పద్ధతులు విదేశాలవారికి అలియకుండాపోయిన మేధావి విద్యార్థులకానికే అది శోకంగా తెస్తుందని ఆయన అన్నారు.

మహాత్మాగాంధీ సత్యహింసలను ప్రబోధించిన ఈ దేశంలో హింసకు తావులేదనే విషయాన్ని విద్యార్థులకు ఆయన గుర్తుచేసారు. సమస్యల వలన విపేదశాస్త్రి పాగిల్యాన్ని పెంపొందింపకోవాలి. ఉన్నతమైన మార్గాలు ప్రాతిపదికగా ఉండే భావి సమాజానికి ఆ రెండే ముఖ్యమైనవి కాబట్టి ఈ అవసరాన్ని విద్యార్థులు జాగరపడచుకోవాలి. దేశాభివృద్ధి కార్యక్రమమనే ప్రముఖ లక్ష్యాన్ని నిర్విఘ్నంచేయవలసి ఉన్న జాతీయాయకులైన నేటి విద్యార్థులు అనాగాహనాశక్తిని విపేదన శక్తిని పెంపొందించుకోవాలి మంచి-చెడుల విచక్షణాజ్ఞానాన్ని అలవరచుకోవాలని ఆయన ఉద్బోధించారు.

విద్యార్థులలో ఉత్సాహం పరిపూర్ణంగా ఉన్నాయి. వాటిని సక్రమమైన రీతిలో వినియోగిస్తే అద్భుతాలు తెలియగలరు. కానీ పెడత్రోవ పడితే జాతీయ సంపదకు మోరమైన నష్టం వాటిల్లుతుందని ఆయన హెచ్చరించారు.

తప్పుడు పథకాలు అవలంబించేముందు ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా ఆలోచించుకోవాలి "దౌర్జన్యం అనేదే మీ ఆలోచనముండి శాశ్వతంగా దురదృష్టవంతులు" అని విద్యార్థులను ఉద్దేశించి శ్రీ హాథీ అన్నారు.

స్వరణ్‌సింగ్, పీర్జాదా చర్చలు సాగనిస్థితి

విందుకు నూతన వ్యక్తిని ఆహ్వానించిన ఫలితం

వాషింగ్టన్ నుంచి న్యూయార్క్ నుంచి

అక్టోబర్ 6 (పిటిఐ)

విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నిన్న రాత్రి పాక్ విదేశాంగ మంత్రి పీర్జాదాకు ఏర్పాటు చేసిన విందుకు పాకిస్థాన్ వారు కాని భారత-పాకిస్థాన్ సమస్య కాని మరే ఇతర సమస్యలను గురించి గాని చర్చలు జరుగలేదు.

భారత విదేశాంగ మంత్రి ఇటీవల లండన్‌లో ఏర్పాటు చేసిన విందుకు మర్యాద పురస్కరించి పాక్ విదేశాంగ మంత్రి న్యూయార్క్‌లో నిన్న రాత్రి విందు ఏర్పాటు చేశారు

లండన్ విందు సందర్భంలో ఉభయ దేశాల విదేశాంగ మంత్రులు ఏకాంతంగా కూర్చుని మాట్లాడారు. ఆ సందర్భంలో భారత - పాక్ సమస్యల గురించి ఉభయుల మధ్య ఇష్టాగోష్ఠి జరిగింది.

న్యూయార్క్‌లో విందులో పాల్గొనవలసిందిగా పీర్జాదాకు ఆహ్వానం గత బుధవారం వాడు ఆ దినం లండన్‌లో జరిగిన విందులో మరెవ్వరూ ఉండరని సర్దార్ స్వరణ్ సింగ్ అనుకున్నారు. కాని పీర్జాదా నిన్న ఏర్పాటుచేసినవిందులోనూ వియా ఉపస్థితుడు. పాకిస్థాన్ రాయబారికూడా పాల్గొన్నారు.

మూడవవ్యక్తి లేకుండా కాముఖద్దర మాత్రమే కూర్చొనిమాట్లాడాలని కోరినట్టే పీర్జాదా విందులో అట్టి సందర్భం కల్పించనందుకు శ్రీ స్వరణ్ సింగ్ అసంతుష్టినిమాత్రం ప్రకటించలేదు.

పంచాంగం

శుక్రవారం అక్టోబర్ 7

స్వస్తిశ్రీ శార్వరీనామ సంవత్సర భాద్రపద కృష్ణ పక్షము ఉదయం గం 7-08 నిముల వరకు తదుపరి అష్టమి అర్ధరాత్రి పాయంత్రం గం 6-58 నిముల వరకు తర్వాత పూర్ణిమ వస్తోంది లేదు.

ఉదయము వ్యాపార సంబంధ విషయములకూ క్రిడారంగ సంబంధ విషయములకూ మాత్రమే మరియు స్వీకృతి లేదనీ, సాయం త్రిగుండు మాత్రము ప్రయాణములు ఉద్యోగప్రయత్నములు బంధుమిత్రుల సందర్శనకు సహాయపడ తగునని తలతగుమరియాలవు

మధ్యాహ్నం సాయంకాలమయముల బహిరంగ స్థలమూ వ్యాపారపు ఒప్పందములకూ, గృహ నిర్మాణములు భూములు కొనుగోలు చేయుటకూ స్వీకృతి లేనట్లుకూ శుభముకాదు.

వ్యాపార రంగము:- బంగారము మూలికలు మూలికోషధులు యథాతథముగా నడుపును వెంటి, ప్రతి జనవారం, స్టాకులు షేరు ధర తగ్గును.

ఆంధ్రభూమి

శుక్రవారం 7, అక్టోబర్ 66

ప్రమాదభరితమైన వికృత పరిణామం

దృశ్యం దారుణంగా ఉంది. మూడు రాష్ట్రాలలో — ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్ — ఒక్కసారిగా కార్చిచ్చువలె విద్యార్థి ఉద్యమాలు వ్యాపిస్తున్నాయి. దౌర్జన్యం, హింస, విధ్వంసం విచ్చలవిడిగా కొనసాగిస్తున్నారు. శాంతి భద్రతల పేరిట పోలీసులు రంగంలోకి దిగేసరికి ఉద్రేకం మరింత పెరిగి విద్యార్థులు యింకా యింకా రెచ్చి పోతున్నారు. తుపాకి కాల్పులు, బాష్పవాయు ప్రయోగాలు, లాఠీఛార్జీలు పోలీసుల వంతు; బస్సుల దగ్ధకాండ, రైలు పెట్టెల ధ్వంసం, పోస్టాఫీసులూ పోలీసుచౌకీల దహనం మొదలైనవి విద్యార్థులవంతు.

ఉత్తరప్రదేశ్ మరీ అల్లకల్లోలంగా ఉంది. ఇతే మధ్యప్రదేశ్ ఏమంత వెనుకబడి లేదు ఎక్కడికక్కడ పుష్కలంగా సంఘర్షణలు జరుగుతున్నాయి. విద్యార్థులకూ పోలీసులకూ ముఖాముఖి పోటీ!

రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేస్తున్నట్లు? ఆ రాష్ట్రాలలో ప్రభుత్వమనేది ఉన్నదా లేదా? — అనుమానించే స్థితి వచ్చేస్తున్నది. ముఖ్యమంత్రులు, తక్కిన అమాత్యులు, ఏం చేస్తున్నట్లు? అకస్మాత్ కార్చిచ్చును చూసి తెల్లపోయి నిశ్చేష్టంగా నిలబడి చూస్తున్నారు.

కేంద్ర హోమ్ మంత్రి నందాగారికి ఏం చెయ్యాలో తోచక, అగ్రస్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. విద్యార్థి రంగంలో అశాంతికీ క్రమశిక్షణా రాహిత్యానికీ హింసోన్మత్త ప్రవర్తనకూ మూల కారణాలేమిటో ఆ కమిటీ కూలంకషంగా పరిశీలిస్తుందట

ముందుగా యీ కార్చిచ్చును చల్లార్చడం ఎలాగ? అది తక్షణ కర్తవ్యం కదా! ఇంటికి నిప్పంటుకుంటే అగ్నిమాపకదళాన్ని పిలవాలా లేక అగ్ని కారణ విచారణకు కమిటీని వెయ్యాలా? ఏది మొదటి కర్తవ్యం?

ఒక అసాధారణ పరిస్థితి అకస్మాత్తుగా నుడిగాలివలె ఎదురయేసరికి, ధైర్యంగా ముందుకు వచ్చి ఎదుర్కొనే నాథుడు మూడు రాష్ట్రాలలోనూ కరువయాడు. మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ ఎక్కడ దాక్కున్నట్లు? ఏం చేస్తున్నట్లు? వాళ్ల చిరునామా కూడా తెలియకుండా మౌనం వహించారు. వాళ్ల నీతి జాలి కరంగా దయనీయంగా ఉంది. పేటనే రంగంలోకి దూకి విద్యార్థులను శాంతింప చేసే శక్తి ఎవరికీ లేదా? ఒక సెహ్రూ, ఒక రాజేంద్రబాబు, ఒక ప్రకాశం — యిలాగే చేతులు ముడుచుకునే కూర్చునే వారా? విద్యార్థి మూకలు ఎంత ఉద్రేకానికి లోనై పోయినా తమ గౌరవాన్ని, అభిమానాన్ని చూరగొనే ప్రజానాయకుడు రంగంలోకి వస్తే తప్పకుండా ఆగిపోయే వారు.

అటువంటి నాయకులు ఇవాళ లేరు. కేవలం పెత్తందారులు మాత్రమే మిగిలారు. అందుకనే భారమంతా పోలీసులపై పడింది కాంగ్రెస్ అతిథుల కృషి. అహింసా సిద్ధాంతాలు, యుగయుగాల సంస్కృతి — అన్నీ హరించి పోయాయి. ఒక్కుమ్మడిగా విద్యార్థులు విజృంభించేసరికి, కనీసపు శాంతి భద్రతలనైనా కాపాడలేని పెత్తందారులు అధికారంలో ఉన్నారు. ఉత్తరప్రదేశ్ అతిరథుడు శ్రీ సి. బి. గుప్తా గారు ఎక్కడున్నట్లు? తన జన్మదినోత్సవానికి 43 లక్షల రూపాయిల పర్సును వసూలు చేయగలగే చాతుర్యం మిన్నహా విద్యార్థుల మధ్యకు వెళ్లగలిగే శక్తి ఆయనకు లేదెందువల్ల?

అధికార పార్టీ పెత్తందారులవిస్పష్టాయత అటుంచుదాము.

విద్యార్థులు అకస్మాత్తుగా ఎందుకిలా విజృంభిస్తున్నారు? ఒక్కసారిగా ఆవేశం తెచ్చుకుని మొత్తం సంఘం మీద తిరుగుబాటు చేస్తున్నారు? వాళ్ల తగాయిదా ఎవరితో? దేనితోనూ?

అది అర్థం కావడం లేదు. వార్తా సంస్థలు అందించే సమాచారం అయోమయంగా ఉంది. విడివిడిగా సంఘటనల వార్తలను అందిస్తున్నాయి గాని, అంతర్లీనంగా ఉన్న ప్రేరణ లేమిటో, కారణాలేమిటో వివరించడం లేదు. విద్యార్థులను బాధిస్తున్న సమస్యలేమిటి? వేటికోసం పోరాటం ప్రారంభించారు? వాళ్ళకు ఏం కావాలి?

ఎవరూ చెప్పరు. ప్రభుత్వాలు వివరంగా ప్రకటనలు చెయ్యవు. సమస్తమూ అయోమయం. సరియైన సమాచారం గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు!

తెరవెనుక వత్యాలను దాచిపెట్టడానికి అందరూ ప్రయత్నిస్తున్నప్పటికీ, భాయంగా ఒకటి తెలుస్తూనే ఉంది. కేవలం విద్యార్థుల సమస్యలకు సంబంధించిన ఉద్యమం కాదిది. రాజకీయ పార్టీల ప్రమేయం విధిగా ఉంది. ఒక పద్ధతి, ఒక వ్యూహం ప్రకారం సాగుతున్న యీ అరాచకం. దౌర్జన్యకాండ, విద్యార్థులొక్కరే నడిపిస్తున్నది కాదు. వాళ్ళ యిబ్బందులకూ చదువులకూ మాత్రమే పరిమితమైతే, ఇంత దౌర్జన్య కాండ పెద్ద స్థాయి ఉద్యమం కొనసాగదు. అరాచకాన్ని సృష్టించడానికి సంకల్పించిన రాజకీయ పార్టీలు విద్యార్థులను రెచ్చగొట్టి నేర్పుగా వినియోగించుకుంటున్నాయి.

అజ్ఞాతంగా ఉండదల్చుకున్న ఒక వైస్-చాన్సలర్ నిన్న ఢిల్లీలో అదే భావాన్ని వెల్లడించారు. ఈ ఉద్యమంలో చైనా రెడ్ గార్డుల ప్రక్రియ ఛాయలు పొడగడుతున్నాయన్నారు. తెరవెనుకనుండి ఎవరో ఎగనన దోస్తున్నారు.

ఎవరు వాళ్ళు? — అదే ముఖ్యమైన ప్రశ్న.

రాజకీయ రంగంలోఉన్న ముఠాలు, గ్రూపులు, వాటి మధ్య కావేషాలు, కార్పణ్యాలు— అవన్నీ విద్యార్థి సంఘాలలోకి కూడా ప్రవేశించాయని ఆ వైస్—చాన్సలర్ అన్నారు మంత్రి వర్గంలో రెండు ముఠాలుంటే విద్యార్థులు కూడా చెరొక పక్షంగా చీలిపోతున్నారు. ఉపాధ్యాయులను, విద్యార్థిగారులను విమర్శించడం అర్థరహితం పరిస్థితి వాళ్ళ చేతులు దాటిపోయింది తిలిదండ్రులు ఏం చేస్తున్నారు? తమ కుమారుల పటకుమారులు పట తీసుకోవలసినంత ప్రద్ధతిసుకునిక్రమశిక్షణను నేర్పుతున్నారా? అది తలిదండ్రుల ప్రథమ కర్తవ్యం. వాళ్ల సహకారం లేనప్పుడు ఉపాధ్యాయులు ఒక్కరు చేయగలిగేదేముంది?

ఆ వైస్—చాన్సలర్ చెప్పినవన్నీ అతరాలా నిజం. తలిదండ్రుల అధికారాన్నే విద్యార్థులు ధిక్కరించి విచ్చలవిడిగా సంచరిస్తూంటే అదుపులో పెట్టేదెవరెవరు? ఇవాళ సమాజంలో ఎక్కడ చూసినా కుటిల్యేషం, స్పర్థలు, వర్గద్వేషం కలుషరాజకీయాలు. అధికార పార్టీలోనే ముఠాల మధ్య హోరాహోరీ పోటాటలు— ఇవన్నీ చూస్తున్న విద్యార్థి వాటి మధ్య పెరుగుతున్న విద్యార్థి, తనుకూడా అవే పద్ధతులను అవలంబిస్తాడు ఉపాధ్యాయులు కూడా విలువలన్నింటికీ తిలోదకాలిచ్చిము తాలో చేరిపోతున్నారు.

ఈపరిణామం ఎప్పుడో ఒకప్పుడు రాకతప్పదు ఇప్పుడు వచ్చింది. ఎలా ఎదుర్కోవాలో తెలియక అధికార పార్టీ తికమకలు పడుతున్నది. "నీవు నేర్పినవిద్యయే నీరజాక్ష;"— అన్నట్లు, అధికారపార్టీ తన రాజకీయ స్వప్రయోజనాలకు విద్యార్థులను యథేచ్ఛగా వాడుకుంటూన్నప్పుడు, ప్రతిపక్షాలు చేతులు ముడుచుకుని దూరంగా ఉంటాయా? అరాచకాన్ని రెచ్చగొట్టి అధికార పార్టీని బలహీనం చేయడానికి ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. సహజమేకదా!

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం చివరకు శాంతి భద్రతలను కాపాడలేని రుగ్మత స్థితికి వచ్చేసింది.

ఈ పరిణామాన్ని యిక్కడికైనా ఆపలేకపోతే అంటువ్యాధి వలె దేశమంతటా వ్యాపిస్తుంది. కేంద్రప్రభుత్వం వెంటనే కలగచేసుకుని ముందుగా కార్చిచ్చును అరికట్టాలి. ఆ తరవాత విద్యాలయాలను రాజకీయ పెత్తందారుల బారినుండి రక్షించడానికి విద్యావేత్తలసహాయంతో పటిష్టమైన ఏర్పాటు చెయ్యాలి. ఇతే— ఒక చిక్కుంది. సందాగారుగాని, ప్రధానిగాని, తమ పార్టీవారిని అదుపులో పెట్టగలరా? విద్యా విధానంతో జోక్యం చేసుకోకుండా విద్యారంగాన్ని ప్రముఖ విద్యావేత్తలకు అప్పగించి, వారికి సముచితమైన స్వేచ్ఛ, అధికారం యివ్వగలరా?

సమస్య చాలా సంక్లిష్టమైనది. నేటి వికార పరిస్థితి చివరకు ఎలా పరిణమిస్తుందో చెప్పడం కష్టం లోకదృష్టిలో అపఖ్యాతి పాలవుతున్నాము. దేశానికి అనేకవిధాల హాని జరుగుతున్నది.

వియత్నామ్ నిస్సైనిక మండల తూర్పుభాగంపై దాడుల విరమణ

సరిహద్దుల ఉల్లంఘనల ఆరోపణపై దర్యాప్తునకు పిలుగా అమెరికా ఉత్తర్వు

వాషింగటన్ అక్టోబర్ 6 (రాయిటర్)

ఉత్తర దక్షిణ వియత్నామ్ల మధ్య కల నిస్సైనిక మండలంలోని తూర్పు ప్రాంతంపై కొంతకాలంగా పాటుబడుతున్నదని పైట్ హౌస్ ఉత్తర్వు చేసింది

1964వ సంవత్సరంలో టెసిహాన్ మా వేళలో కదుర్చుకున్న ఒప్పందాలకు విరుద్ధంగా ఆ నిస్సైనిక మండలంలోకి సేనలు ప్రవేశించాయనే ఆరోపణపై దర్యాప్తు జరపవలసిందిగా పైట్ హౌస్ ప్రతినిధి డాక్టర్ విలియమ్ మోయర్స్ చెప్పారు. కాబట్టి వేయడానికి కాత్కాలికంగా సైనికులను పంపే విషయాన్ని ప్రస్తావించగా, తాను అవిధంగా చెప్పలేదని ఆయన సమాధానమిచ్చారు. వియన్నామ్లో యుద్ధ తీవ్రతను తగ్గించే యత్నానికి, దీనికి సంబంధం ఉన్నట్టుకూడా ఆయన చెప్పలేదు.

వియత్నామ్లోని ఒక రంగంలో యుద్ధ తీవ్రతను తగ్గించే ప్రయత్నానికి ఈ చర్యకు భంగం కలగదని ఉన్నదని తెలియజేశారు కాబట్టి ఈ విషయం దర్యాప్తు జరుపుతున్నదో, లేదో మోయర్స్ చెప్పలేకపోయారు.

నిన్నటి ఉత్తర్వును కాన్సన్ వ్యయంగా జారీ చేసారా అనే విషయాన్ని కానీ ఎప్పుడు జారీచేసారనే విషయాన్ని కానీ ఆయన చెప్పలేదు.

ఇది ఇలాఉండగా, ఆ నిస్సైనిక మండలంలో సైనికులు ఎవరూలేకుండా చేయడానికి ఈచర్య గైకొన్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి రస్క్ మ్యాయార్క్లో చెప్పారు.

సమితి ప్రధాన కార్యదర్శి ఉతాంట్ తో నిండు సందర్భంలో సమావేశమైన అనంతరం ఆయన పైవిధంగా చెప్పారు వియత్నామ్లో కాంతిసాధనాపనులాలవట్ల అమెరికా ఆశాభావం తొలగిపోయిందని ఆయన చెప్పారు అయితే పోరాటం పెరిగి నలియలేదు కాబట్టి ఉత్తరవియత్నామ్ పై బాంబులు వేయడాన్ని విరమించాలనే ఉద్దేశ్యం అమెరికాకు ప్రస్తుతానికి లేదని తెలుస్తున్నది

ఇది ఇలా ఉండగా దక్షిణ వియత్నామ్కు అదనంగా మరొక 4 వేల మంది సైనికులను అమెరికా పంపిది వీరితో దక్షిణవియత్నామ్లో అమెరికా సైనికుల సంఖ్య 215 వేలకు పెరిగింది

అణుశక్తితో తయారుచేసిన అగ్నిగోళాలను సైనిక ప్రయోగానికి వాడడానికి అమెరికా సన్నాహాలను దక్షిణ వియత్నామ్కు పంపినట్టు అమెరికా రక్షణ శాఖ ప్రతినిధి వాషింగటన్లో ప్రకటించారు అయితే అణుశక్తితో తయారుచేసిన అగ్నిగోళాలు సుకూడా వి. పారా అవే ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ఆయన నిరాకరించారు.

ఆస్ట్రేలియా-న్యూజిలాండ్ దేశాలలో ప్రెసిడెంట్ జాన్సన్ పర్యటన

వాషింగ్టన్ అక్టోబర్ 6 (రాయిటర్)

ప్రెసిడెంట్ జాన్సన్ ఈ నెల 19 నుండి 2వ తేదీవరకు న్యూజిలాండ్ ఆస్ట్రేలియా దేశాలలో పర్యటిస్తారు.

నిజామాబాద్ చక్కెర ఫ్యాక్టరీ కార్మికుల ప్రత్యక్ష చర్య

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, అక్టోబర్ 6

నిజామాబాద్ సహకార చక్కెర ఫ్యాక్టరీ పిల్బందికి కొత్త కాలను ఫ్యాక్టరీ పాలకవర్గం వెంటనే తీర్చవలసిందిగా, మజ్దూరు సభ ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మద్ ఇసిరుద్దీన్ అక్టోబర్ 17 వ తేదీనుండి ఫ్యాక్టరీ గేటువద్ద నిరాహారదీక్ష ప్రారంభిస్తారని నిజామాబాద్ సహకార చక్కెర ఫ్యాక్టరీ మజూర్ సభ, ఫ్యాక్టరీ పాలకవర్గానికి నోటీసు జారీచేసింది

రిక్షాల విచారాల పరిష్కారానికై ప్రత్యక్ష చర్యకు పూనుకోవాలని అక్టోబర్ 1 వ తేదీన జరిగిన మజూరు సభ సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు.

ఈ ఫ్యాక్టరీ పాలక వర్గం కార్మికులను పనినుండి తొలగించడం ప్రారంభించిందని పారిశ్రామిక వివాదముల చట్టం 25 వసెక్షన్ లో నిర్దేశించిన విధానానికి విరుద్ధంగా ఇప్పటి వరకు 60 మంది కార్మికులు పనినుండి తొలగించబడ్డారని మజూర్ సభ ప్రతినిధి ఆంధ్రభూమి విలేకరికి చెప్పారు

మజూర్ సభ సమర్పించిన విజ్ఞాపన పత్రంలో, సిబ్బంది బోనస్ మరియు వేతనాలు, వైద్య సౌకర్యాలు, సిబ్బంది ఇళ్లవర్పాటు కార్మికసిబ్బందిపిల్లలకు విద్యాసౌకర్యాలు, మొదలైన కోర్కెలను ఫ్యాక్టరీ పాలక వర్గానికి నివేదించారు.

జనరల్ అసెంబ్లీలో దక్షిణాఫ్రికా ప్రతినిధి ప్రసంగం నిలిపివేత

అత్యధికాధ్యక్షమితి అక్టోబర్ 6 (రాయిటర్)

అత్యధికాధ్యక్షమితి జనరల్ అసెంబ్లీలో దక్షిణాఫ్రికా ప్రతినిధి నిన్న ప్రసంగించబోయేముందుగా ఆఫ్రికా రాజ్యాల ప్రతినిధులు సభనుండి వాకౌట్ చేసారు. పలు ఆసియా రాజ్యాల ప్రతినిధులూ, కమ్యూనిస్టు దేశాల ప్రతినిధులు కూడా వారితోపాటు సభనుండి వెళ్లిపోయారు.

సర్కార్ ఎక్స్ప్రెస్ ఆపాలనినిడుబ్రోలులో సత్యాగ్రహ సన్నాహం

(ఆంధ్రభూమి విలేకరి)

నిడుబ్రోలు అక్టోబర్ 6

అక్టోబర్ 10 వ తేదీ నుండి అధివారిగా ప్రారంభించదలచిన సత్యాగ్రహంలో పాల్గొనడానికి తమ సంసిద్ధతను తెలిపిన మూడును దీ దగాలనుకారులను పోస్టుగారు, నిడుబ్రోలు రైల్వే స్టేషన్ వద్ద పేరు కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ సి. ప్రకాశాపాటి అతిథి దివ్య వారికి వస్త్రధారణ గావించి పోలీసులకు విచారణ పెట్టబడ్డారు ఇక్కడ హోదృతంలో పాల్గొనే అభ్యర్థుల జాబితాను పోలీసులు సేకరించారు. కాబట్టి ఉత్తరవియత్నామ్ పై బాంబులు వేయడాన్ని విరమించాలనే ఉద్దేశ్యం అమెరికాకు ప్రస్తుతానికి లేదని తెలుస్తున్నది

ఇది ఇలా ఉండగా దక్షిణ వియత్నామ్కు అదనంగా మరొక 4 వేల మంది సైనికులను అమెరికా పంపిది వీరితో దక్షిణవియత్నామ్లో అమెరికా సైనికుల సంఖ్య 215 వేలకు పెరిగింది

అణుశక్తితో తయారుచేసిన అగ్నిగోళాలను సైనిక ప్రయోగానికి వాడడానికి అమెరికా సన్నాహాలను దక్షిణ వియత్నామ్కు పంపినట్టు అమెరికా రక్షణ శాఖ ప్రతినిధి వాషింగటన్లో ప్రకటించారు అయితే అణుశక్తితో తయారుచేసిన అగ్నిగోళాలు సుకూడా పంపారా అనే ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి ఆయన నిరాకరించారు.

ఓ వ్యాంపులు, ఆంక్షల దాన్యాల పోకు వర్తకం జాతీయకరణ

పి. ఎస్. పి. ఎన్నికల ప్రణాళికలో విజ్ఞప్తి

లక్నో, అక్టోబర్ 6 (యు. యన్. ఐ. టి. ఐ)

బ్యాంకులను, బీమా సంస్థలను జాతీయం చేయాలని, ఆహారధాన్యాల పోకు వర్తకాన్ని సమాజ ఆధ్వర్యం క్రిందకు తెస్తామని ప్రజాసోషలిస్టు పార్టీ ఎన్నికల ప్రణాళిక కోరుతున్నది

ప్రస్తుతం ఇక్కడ సమావేశమౌతున్న పి ఎస్ పి జాతీయ కార్యవర్గం ఎన్నికల ప్రణాళికలో ఒక భాగాన్ని నిన్న ఆమోదించారు.

వ్యవసాయం, కార్మిక, ప్రణాళిక పారిశ్రామిక రంగాలకు సంబంధించినంత వరకు ఎన్నికల ప్రణాళికను నిన్న ఆమోదించారు.

విద్య, దేశరక్షణ విదేశాంగవిధానం, పరిపాలనా సంస్కరణలకు సంబంధించిన భాగాన్ని నేడు సమావేశంలో చర్చిస్తారు.

వ్యవసాయరంగం అభివృద్ధికి పి ఎస్ పి ఎన్నికల ప్రణాళికలో ప్రస్తుత పథకాన్ని సూచించారు. నిర్ణయించిన పథకాలను సమర్థవంతంగా అమలుపరచడం, భూ సంస్కరణలను ప్రవేశపెట్టడం, మూడేళ్ళ వరకు వ్యవసాయదారులకు ఉచితంగా నీటి పారుదల సౌకర్యం కల్పించడం, భూమిశిస్తువర్ధతిని రద్దుచేసి దాని స్థానంలో వ్యవసాయదారులపై అదాయం పన్ను విధించేపద్ధతిని ప్రవేశపెట్టడం, వ్యవసాయోత్పత్తికి గిట్టుబాటుధరలను నిర్ణయించడం, పంటలకు పశువులకు ప్రీమియం పథకాలను ప్రవేశపెట్టడం అందులోని ముఖ్యాంశాలు

వ్యక్తుల కనీ గరిష్ట అదాయాలను 1:10 నిష్పత్తికి పరిమితం చేయడానికి కాయకర్తులా కృషి చేయగలమని ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసారు.

నవ భారత నిర్మాణం

ఈరోజు అనేక ఆర్థిక పారిశ్రామిక రంగాలలో దోపిడీ విధానాలకు ఆస్కారంలేనటి నవ భారత నిర్మాణానికి ఇప్పటికైనా అవకాశం లేకపోలేదని ప్రజలకు నచ్చ చెప్పడానికి వచ్చే జనరల్ ఎన్నికలు ఒక అవకాశంగా ప్రజాసోషలిస్టుపార్టీ భావిస్తున్నది.

పారిశ్రామిక వ్యవస్థలో మౌలికమైన మార్పులు కొనితీసుకొనడానికి కాని నవభారత నిర్మాణంలో పాల్గొనడానికి ప్రజలకు నిజమైన అవకాశ కల్పించడం గురించి కాని శ్రద్ధ వహించకుండా వామపక్ష కమ్యూనిస్టు కార్యక్రమాలతో కూడిన ఉత్పత్తి విధానాన్ని అనుసరిస్తే పి సోషలిజం ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అత్యధికుని పి ఎస్ పి ఎన్నికల ప్రణాళికలో అభివర్ణించారు

దేశ రక్షణ కృషిలో తోడ్పడడంలో ప్రజలు ప్రదర్శించిన ఉత్సాహంలో పాటు యుద్ధరంగంలో మన సైనికుల సాహసకృత్యాలనుపి, ఎస్, పి, కార్యవర్గం ప్రశంసిస్తూ, యుద్ధరంగంలో పాందించిన విజయాలను దౌత్యరంగంలో కోల్పోతున్న పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వ అవకతవక విధానాలే కారణమని విమర్శించారు.

చైనా రాజ్యవిస్తరణకాంక్ష

భూటాన్ భూభాగంలోకి చైనీస్ సైనికుల అక్రమ ప్రవేశం గురించిన వార్తా వార్తలపట్ల తీవ్ర ఆందోళన వెలిబుచ్చుతూ పి. ఎస్ పి. జాతీయ కార్యవర్గం నిన్నటి సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించినది

మొత్తం ఆసియా ఖండంపై తన ఆధిపత్యం చలాయించడానికి చైనా అమలపరిస్తున్న సామ్రాజ్యవాద ధోరణి రాజ్య విస్తరణవాదాన్నంగలో భూటాన్ సరిహద్దుల ఉల్లంఘన ఒక భాగమనడం సువిదిత మేనని కొందేళ్ళక్రితం భూటాన్ ప్రధాని జిగ్మే డోర్జి హత్యా సంఘటనతో చైనా కుటిల నీతి స్పష్టముగా వెల్లడైనదని ఆ తీర్మానంలో చెప్పారు.

చైనా దురాక్రమణ ప్రతిమటనలో భూటాన్ కు సర్వవిధాలా సహాయం అందచేయాలని ఆ తీర్మానం ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

బోధన్ సబ్ కలెక్టరు ఆఫీసు యెదుట నిరాహార దీక్ష

గీత కార్మికుల ప్రదర్శనలు

(నిజామాబాద్ అక్టోబర్ 6)

బోధన్, కామారెడ్డి తాలూకాలలో అక్కడి కల్లుగీతకార్మికులు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానానికి నిరసనగా కల్లుగీత కార్మికుల యూనియన్ ఆధ్వర్యాన ఈ తాలూకాకు చెందిన దాదాపు 500మంది గీత కార్మికులు బోధన్ పట్టణంలో ఊరేగింపు జరిపారు

అటుపిమ్మట నిర్వాటు చేసిన బహిరంగసభలో, కొందరు వ్యక్తులు గీత కార్మిక వ్యతిరేకం అరోపించుకొని యూనియన్ సభ్యులలో అనైక్యతను పెంపొందిస్తున్నదనుకు, వారి పై జరిగిన ఉపన్యాసకులు విమర్శించారు ప్రారంభములో కుదుర్చుకొనిన ఒప్పందాలను అక్కడికక్కడ పాటించడం లేదని వారు ఆరోపించారు కల్లుగీత కార్మికుల యూనియన్ నిర్వాటు చేసిన ప్రదర్శనలమ నిరసనసభను, బోధన్ పట్టణానికి చెందిన అన్ని పార్టీలు కార్మిక యూనియన్లు సమర్థించాయి. కల్లు గీత కార్మికుల యూనియన్ అధ్యక్షులు శ్రీ నారాయణ వి కాగోడు యూనియన్ సభ్యులు బోధన్ సబ్ కలెక్టరు కార్యాలయము యెదుటనిరాహారదీక్షను ప్రారంభించారు

ప్రజావాణి

సవరాత్రారంభం ఎప్పుడు

అయ్యా!

ఈ సంవత్సరము శార్వరి నామ సంవత్సరం అమావాస్య ది 14-10-1966 శుక్రవారము నాడు ఉదయము గం 7-28 నిముల వరకు నున్నది మరునాడు అనగా 15-10-1966 శనివారము నాడు పాడ్యమి ఉదయము గం 7-08 నిముల వరకు నున్నది దీనికి వ్యతిరిక్తముగా పాడ్యమి అష్టమి తిథులను చూపు సంతాజ్ఞములు మార్య వివిధ ప్రదేశములలోని యీ క్షేత్రములకు నిర్దిష్టములుగుచూ వేదవచన శాస్త్రములను చున్నవి.

"అర్కాద్విసిద్ధిః ప్రాచీయద్యాత్యవాదపాళ్ళతిథ్యాదమాన మంతేన సేయా ద్యాదశతిథిః"

"దశకృతం వ్రతముళతి దానంకోటి ఉపదేశం ఉపదేశం బలుతుర్య గోళమ్"

"సంపార్యస్సుపుత్రతరం పీఠం తిథాది యత్ర తత్ప్రాప్తిః గ్రహోత్సవం కృత్వా వ్యాసర్థ దేశా"

"కాల సంపాం పరాయతా యం ప్రాణిపాదయేత్! పితాతియోజయేద్భీజం యత్ర విద్యాయకారిణి"

"యస్మిన్ నపేయ తిథాల యోదృష్ట గడితెత్యాగ్నిమ దృశ్యత తేనపేడుకు త్యాతిథ్యాది నిర్ణయమ్"

కాన ప్రజలెట్టి సందేహమును పెట్టుకొనక ది 14-10-1966 శుక్రవారము నాడు దేవి నవరాత్రారంభమునుతేసి ది. 28-10-1966 ఆదివారమునాడు విజయదశమిని జరుపుకొనవచ్చునని విజ్ఞప్తి చేయుచున్నాడను.

పండిత

వి. యం. సూర్యనారాయణశర్మ

సికింద్రాబాద్

* * * *

దసరా సెలవుల పొడిగింపునకై విజ్ఞప్తి

అయ్యా

పాఠశాలలకు మొదటిటరంలో ఇచ్చే దసరా సెలవులు అక్టోబర్ 15 వ తేదీ నుండి ప్రారంభమై 28వ తేదీతో ముగుస్తున్నాయి. ప్రభుత్వ అమోదించి మంజూరుచేసిన సెలవుల జాబితా ప్రకారమైతే మే నెలలోగానూ తిథి వల్ల నెలమీద దసరా పండుగ ఈనెల 8వ తేదీన నిర్ణయించబడింది. కాబట్టి పాఠశాలలకు ఇచ్చే దసరా సెలవులు పండుగరోజే అక్టోబర్ 28వ తేదీ కాబట్టి మూసివేయాలి. దూర గ్రామస్థులు, బస్సు సౌకర్యాలు లేని చోట్ల నివసించే ఉద్యోగులు, పండుగ రోజునే బయలు దేరవలసి వస్తుంది. హిందువులకు, పవిత్రమైన పెద్ద పండుగలలో దసరా ఒకటి ఈవాడు కమీ వృత్తం కాకనిదే ఎన్నరూపాయలు దేరరు.

కమీవృత్తం కాలు వాటి పాయంత్రం వేళ మాత్రమే లభ్యమౌతాయి. అందువల్ల అమావాస్యగా వచ్చే అదాలాన్ని పాటించకుండా బయలు దేరడానికి ఇష్టపడరు. ప్రభుత్వ ఉద్యోగులు, తమ పిల్లలకు కష్టమైన, ఇబ్బందులుకుగురించి దసరా సెలవులను ఈ నెల 26 వ తేదీ వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

భీమగల్లు సి హామన్

* * * *

దసరా సెలవులు

అయ్యా!

విద్యాశాఖాధికారులు ప్రకటించిన ప్రకారము పాఠశాలలకు ఉపాధ్యాయ వృత్తి శిక్షణాలయములకు 15-10-66 నుండి 28-10-66వరకు సెలవులున్నవి కాని 18-10-66న మహాలయ అమావాస్య సెలవు దినముగా పరిగణించి 14-10-66నుండి 15నుంచి సెలవులుగా ప్రకటి చుటకు శోచనీయము. యదార్థముగా 14న మహాలయ అమావాస్య అది హిందువులకు భారత దేశమునకు ముఖ్యమైన పవిత్ర దినము దసరా సెలవు మహాలయ అమావాస్యలోనే ప్రారంభమగును. కనుక 18-10-66కు బదులుగా 14 సెలవు ప్రకటించి 14 నుంచి 24 వరకు దసరా సెలవులుగా ప్రకటించిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు తదితర ఉద్యోగులకు విలుగామ చాలా ప్రయోజకరముగా వుండునని ఆశించుచున్నాము

ఇప్పటూరు టి. సుబ్రహ్మణ్యం

* * * *

హౌసింగ్ బోర్డు తెస్తున్న నిబంధలు

అయ్యా

హౌసింగ్ బోర్డులో సంబంధాలు కల్పుకుని ఇళ్ళు ఖాళీగా దక్కుకుని విలో దిగిలిడి నాయారు. పట్టిగాలి ఇళ్లు వెనుకటబుల్నారు ఇటీలవలే బోర్డు వారు ఒక ప్రకటనని (అనధికార ప్రకటన) విడుదల చేశారు. అదేగాక గోలు పద్ధతిపై కొనుక్కున్న యిళ్ళ వరలని మూడు నుంచి ఆరు వేల వరకు అధికంగా వెచ్చుతున్నారు. అనంతరం మేటు నిబంధనలు ఇప్పటికే ప్రజలు నతమత మవుతున్నారు. వడ్డీలకి వడ్డీలని ప్రజల మండి ఈ పేరుతో గుంజుతున్నారు

ఇది చాలక పుళి మీద పుట్టలాగ మునిసిపాలిటీ పన్నులు నల్గాయి. పన్నులు వెంట ఖరీదున్న ఇంటి మీద ఏటా రకమారుమి 200 కూపాయలదొస్తున్న పన్నులు విధిస్తారు. ఇంతేకాక ఆ ఇళ్ళ యందు మరొక టి లేదు. ఇళ్ళకు గ్రామస్వాధీనం చేయకుండా ఇంటి మీద ఏటా రకమారుమి పన్నులు విధిస్తారు. అయితే ఇళ్ళ మీద పన్నులు నల్గాయి. పన్నులు వెంట ఖరీదున్న ఇంటి మీద ఏటా రకమారుమి 200 కూపాయలదొస్తున్న పన్నులు విధిస్తారు. ఇంతేకాక ఆ ఇళ్ళ యందు మరొక టి లేదు. ఇళ్ళకు గ్రామస్వాధీనం చేయకుండా ఇంటి మీద

కాళేలను

మప్రసిద్ధ ఫటాఫట్ సైకిల్ మీద తిరిగి విక్రయించడానికిమంచి అనుభవంగల నమ్మకమైన సేల్స్ మెన్ కావలెను. జీతం రాళ్లకు స్వయంగా దిగుబడి చిరునామాతో సంప్రదించండి.

ఫటాఫట్ సేల్స్ డిపో
బేగంబజార్, హైదరాబాద్-12

(B.A.P.)

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

విశాఖపట్నంలో కేంద్ర కార్మిక సిటీ సరవళాలు మూసివేసరపరాకు ప్రత్యేక పనులను పనిచేయడానికి చెందిన పాలాలను వారి లెయడానికి దరఖాస్తులను విశాఖపట్నంలోవున్న గ్యారిసన్ ఇంజనీర్ వారు 15-10-66 వరకు తీసుకుంటారు అందవలసిన ఖర్చు రు. 0-25 అతకు ఇతర వివరాలకు 5-10-66 తేదీ ఇండియన్ ఫ్రీడ్ జర్నల్‌ను చూడండి

డి ఎ-2 (460)/66.

దసరా - దీపావళి సందర్భంగా
15-11-1966 తేదీ వరకు
బుక్ చేసిన ఆర్డర్లపై
10% ప్రత్యేక కన్సెషను

జూపిటర్
వింగ్‌షట్టర్స్ అండ్ రోలింగ్ గ్రిల్స్ వర్కర్స్‌లో ఉత్తమమైన వనరులనే వీటికి ఏ మాత్రం తీసిపోవు.
సమంజసమైన ధరలు
ఆఫీసు, 1-7-878 బాగ్‌లింగంపల్లి
హైదరాబాద్
ఫ్యాక్టరీ : 2-28, నవోదయనగర్
(ఫోన్ : 35942-39089)
నిధ్యం లేనివోట్ల పీజంబులుకావాలి

కంగల్‌లో గొప్పవేలం

రామకొండలో (వయా నవీన్‌నగర్) నగర్ రోడ్‌లో 10002/2 చెందిన సువిశాలమైన భవనము ఆదివారం 10-66 వ ఉదయం 10 గంటలకు వేలం వేయబడును. వైశాల్యం మనూరు 3989 చ.గ. వ్యాపారులకు, స్కూళ్లకు, హాస్టళ్లకు మొదలైన వాటికి చాలా అనుకూలమైనది. పెట్టుబడికి అరుదైన అవకాశం.

ఎస్టేట్ ఆక్షనీర్స్
స్థాపితం: 1988, సైదాబాద్ రోడ్,
కాచిగూడ, ఫోన్ 44968

(B.A.P.)

జగిత్యాలలో వేలం

జగిత్యాల (కరీంనగర్ జిల్లా) లో కొత్తపేట మొహల్లాలో వున్న ఒక చెందిన కమ్మల బంగళా నెం. 4-1-95, ఆదివారం 16-10-66 న ఉ 10-30 కు నిశ్చయమైతే గాని లేక 8 భాగాలుగా గాని వేలం వేయబడును.

లక్కీ ప్రాపర్టీ గవర్నమెంట్ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్
ఇపిమియా బజార్ హైదరాబాద్
ఫోన్ : 46071

(B.A.P.)

లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
(1956 జీవితబీమా కార్పొరేషన్ చట్టం క్రింద నెలకొల్పబడినది)
హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు

హైదరాబాద్ హార్టికల్చర్ బాగ్‌లో వున్న మెడికల్ ప్రాక్టీషనరు డాక్టర్ ఎమ్. వాసుదేవరావుగారి జీవితంపై ది లైఫ్ ఇండియా లో ఆపరేటివ్ ఇన్‌స్యూరెన్స్ సొసైటి లిమిటెడ్, మద్రాసు యూనిట్ చే జారీచేయబడిన 24567952 నెంబరు బీమాపాలసీ పోయినదనీ, ఈ రోజునుంచి ఒక నెల రోజుల లోగా మాకు అభ్యంతరాలు ఏవీ రానివడలో మరొక డ్యూప్లికేటు పాలసీ జారీ చేయబడునని ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

హైదరాబాద్ సం. జి. రాము
7-10-1966 డివిజనల్ మేనేజర్

(R-5104)

విజయవాడ సబ్‌కలెక్టర్ ఆఫీసు వద్ద కమ్యూనిస్టుల పికెటింగ్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ అక్టోబర్ 6

కేంద్రంలో కిరోసిన్ 69 పైసల చొప్పున పేదలకు అమ్మించాలని కోరుతూ పట్టణ కమ్యూనిస్టుపార్టీ (మిత్రవాద వర్గం) కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు మరి ముగురు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఐదు రోజులుగా నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు.

ఈ విషయంపై సివిల్ సప్లైస్ అధికారులతో చర్చలు జరుపుతానని కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ జయరాం పి జాన్సన్ నిన్న ప్రదర్శకులకు తెలిపారు.

కమ్యూనిస్టుపార్టీ రామ పట్టణ కార్యదర్శి శ్రీ తిమ్మన పోతరాజు మరి నలుగురు శ్రీ టి. వెంకటేశ్వరరావు జలిపిన కొత్తపేట పట్టణ పామర్రు మాచవరంగా సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మరొక చెడ్లో నేడు నిరసన దీక్షను ప్రారంభించారు.

ఆహార కార్యాల ధరల పెరుగుదల పట్ల వ్యతిరేకతను ప్రకటిస్తూ పార్టీ మిత్రవాద పక్షానికి చెందిన వందమంది కార్యకర్తలు ఇట్లుఇట్లుగా సబ్ కలెక్టర్ ఆఫీసు ఎదుట నేడు పికెటింగ్ జరిపారు. పికెటింగ్‌లో పాల్గొన్న ప్రదర్శకులు కేంద్రలో కిరోసిన్‌ను 69 పైసలకు అమ్మించాలని కోరుతూ నినాదాలు చేసారు. పికెటింగ్ చేసిన కార్యకర్తలను పోలీసులు నిర్బంధంలోకి తీసుకొన్నారు. అరెస్టు అయిన కార్యకర్తలలో నగం మంది మహిళలేనని తెలియవచ్చింది.

విజయవాడలో సిటీ బస్సుల సంఖ్య పెంచాలని విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబర్ 6 యు.ఎన్.ఐ.

విజయవాడలోని ఒక కళాశాలకు చెందిన రెండు వందలమంది విద్యార్థులు సిటీ బస్సులసంఖ్యను పెంచాలనికోరుతూ నేడు ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంలో ఏ విధమైన అవాంఛనీయ సంఘటన జరుగలేదని తెలుస్తున్నది.

ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు సబ్ కలెక్టర్ ఆఫీసుకు వెళ్ళి సబ్ కలెక్టరుకు అందచేసిన మెమొరాండంలో సిటీబస్సులు సమృద్ధిగా లేనికారణాన తాము పెక్కు ఇబ్బందులకు లోనవుతున్నట్లు తెలియచేసారు.

వర్ధమాన రాజ్యాలలో అధికారోత్పత్తికి సమితి సంస్థ పథకం

న్యూఢిల్లీ అక్టోబర్ 6 రాయిటర్

వర్ధమాన రాజ్యాలలో ఆహారోత్పత్తిని అభివృద్ధి పరచడానికి ఐక్యరాజ్యసమితి ఆహార వ్యవసాయ సంస్థ యేటా 50 కోట్ల డాలర్లతో మొదలిన పథకాన్ని ప్రతిపాదించింది.

సమితి ఆహార వ్యవసాయ సంస్థ బరోపా ప్రాంతీయ సదస్సులో నేడు శ్రీ బి. ఆర్. సేన్ ఈ కొత్త పథకాన్ని ప్రతిపాదిస్తూ 45 కోట్ల డాలరు రెండేసి రేళాలు కలిసివచ్చే సహాయం ద్వారానూ తక్కిన 5 కోట్ల డాలర్లు అనేక రేళాలు కలిసివచ్చే సహాయం ద్వారానూ సమకూర్చనున్నట్లు తెలిపారు.

ఆహార పెరుగుదల ఆహారోత్పత్తి తగ్గుదల సర్వసామాన్యమైన ఈ కాలపరిస్థితిలో ఈ పథకం ఎంతో కాలానికైనా అవసరమైనటువంటిదని అయన అన్నారు.

బరోపా దేశాలలో అవసరమైన సమస్యగా ఉత్పత్తిచేయడానికి తగు శక్తి స్తోమతలు, సాంకేతికపరిజ్ఞానం ఉన్నాయి కాని, వర్ధమాన దేశాలకు వాటిని కొనడానికిగాని, వినియోగించుకొనడానికిగాని కాకతులేదు అ కారణంగా వర్ధమాన దేశాలకు ఈ పథకం ఎంతో కాలానికి సహాయకారిగా ఉండగలదని అయన అన్నారు.

కొలనుగూడకు విద్యుచ్ఛక్తి సరఫరా

హైదరాబాద్ అక్టోబర్ 6

హైదరాబాదు జిల్లా ఇబ్రాహీంపట్నం తాలూకాలోని గుమ్మడిపల్లి పాని శివారులోని కొలనుగూడా గ్రామంలో 1.08 700 రూపాయల ఖర్చుతో 2 పారిశ్రామిక సంస్థలకు 28 వ్యవసాయ పనులకు 30 గృహావసరాలకు 14 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేసే పథకాన్ని విద్యుచ్ఛక్తి మండలి చీఫ్ ఇంజనీరు మంజూరు చేశారు.

జనసంఘ్ జనరల్ కౌన్సిల్ సమావేశం

నాగపూర్, అక్టోబర్ 6 పిటిఐ

అఖిల భారతీయ జనసంఘం జనరల్ కౌన్సిల్ సమావేశం నవంబర్ 4,5,6 తేదీలలో నాగపూర్‌లో జరుగుతుంది పార్టీ ఎన్నికల ప్రణాళికపై ఈ సమావేశం చర్చించి తుదిరూపు కల్పిస్తుంది

ఆర్థికశాఖ, ప్లానింగ్ కమిషన్ సిబ్బంది తగ్గింపునకు అభ్యర్థన

ప్రధానికి మెహర్ చంద్ ఖన్నా లేఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 (యు.ఎన్.ఐ)

గత కొన్ని సంవత్సరాల నుండి నిరంతరంగా పెరిగిపోయిన ఆర్థిక మంత్రిత్వశాఖ పానింగ్ కమిషన్ సిబ్బందిని తగ్గించివేయాలని కేంద్ర గృహనిర్మాణ శాఖమంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా ప్రధానికి సూచించారు.

సిబ్బంది పెరిగి పోవడం మూలాన ప్రభుత్వ వ్యయం పెరగడమేకాక ఇతర మంత్రిత్వ శాఖలు ఆర్థిక మంత్రిత్వశాఖ మధ్యవైరుధ్యం జాటేటందుకు నడుస్తున్నాయని శ్రీ ఖన్నా ప్రధానికి వ్రాసిన లేఖలో పేర్కొన్నారు.

ఆర్థికశాఖలో ప్రతిపైకుకు ఒకొక్క పైకు సిద్ధంచేయడం జరుగుతున్నది. ఆర్థికశాఖ విధులనుఇతరశాఖలుద్వారా పెట్టుకొని వ్యవహరిస్తే ఈ ఇబ్బంది ఉండదు. ఆర్థిక మంత్రి తన శాఖాధికారులను విలుచుకొని అవసరానికగా సమాలోచనలు సాగిస్తే అనేకఇబ్బందులు తొలగిపోతాయని అయన అన్నారు.

ఖమ్మం మున్సిపల్ చైర్మన్‌గా కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి ఎన్నిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

ఖమ్మం, అక్టోబర్ 6

ఖమ్మం మున్సిపల్ చైర్మన్‌గా కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ పి. పాపయ్య ఎన్నికయ్యారు.

లోగడ చైర్మన్‌గా ఉన్న యల్లా నారాయణ మృతివల్ల ఈ ఎన్నిక జరిగింది.

సబ్ కలెక్టర్ శ్రీ కె. వి. శ్రీనివాస్ నిర్వహించిన ఈ ఎన్నికలలో లక్ష్మీ నరసయ్యకు 7వోట్లు రాగా అయనతో పోటీ చేసిన కాంగ్రెస్ చైర్మన్ శ్రీ పాపారావుకు 6వోట్లు వచ్చాయి.

అల్వాల ముదిరాజ సంఘం

హైదరాబాదు, అక్టోబరు 6

అల్వాల ముదిరాజ సంఘం ఎన్నికలు ఇటీవల జరిగాయి.

అధ్యక్షులుగా శ్రీ కె. యాదగిరి రావు ఉపాధ్యక్షులుగా శ్రీ డి. నారాయణ కార్యదర్శిగా శ్రీ పి. వి. పాండు సహాయ కార్యదర్శులుగా శ్రీ ఎస్. నారాయణ, శ్రీ ఎమ్. వి. పాండు కోశాధికారిగా శ్రీ జి. సి. సత్యనారాయణ సహాయ కోశాధికారిగా శ్రీ జి. ఆర్. సత్తయ్య, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు డి. చిన్న వర్కిహా, మందరామయ్య, బుచ్చిగారి లక్ష్మయ్య ఎస్. రాజమల్లయ్య, జి. నారాయణ, సి. ఎస్. లింగం, డి. సీతారామ్ ఎమ్. వి. పెంకయ్య, వి. గండయ్య, ఎస్. శ్రీరాములు, ఎస్. పద్మాలాల్, కె. పి. బిక్షపతి వి. కిష్టయ్య, టి. వి. పెద్దరామయ్య, జి. కాలరామ్ ఎమ్. వెంకయ్య, వి. ఎస్. మల్లేశ్ ఎన్నికైనారు

అనుమానాస్పదమైన విమానాలు కనిపిస్తే తెల్పాలని విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 6

ఒక అధికార ప్రకటనలో ప్రభుత్వ ఇలాగోరుతున్నది. "జాతీయ భద్రతా ప్రయోజనాదృష్ట్యా భారతభూభాగం పైగుర్తు తెలియనివిమానాలు సంచరించాయి. తక్షణమే అరికట్టడం అవసరం. ఇందుకు సంబంధించిన అధికారులు అవసరమైనప్పుడు తగుచర్యలు తీసుకున్నప్పటికీ ఈ విషయంలో ప్రజల పూర్తి సహకారంకూడా చాలా అవసరం. కాబట్టి ప్రజలు గురుతు తెలియని విమానం అనుమానాస్పదంగా ఎగురుతుండడం కనిపించినచోటయితే అప్రమత్తతవహించి తక్షణమే అనివియాన్ని తమకు సమీపంలోనున్న సైనిక కాని పోలీసు అధికారులకు తగు చర్యకు తీసుకోవడానికి సమీపంలో తెలియజేయాలని విజ్ఞప్తి చేయబడుతున్నది."

విద్యార్థుల దౌర్జన్యకాండ 'రెడ్‌గార్డ్ ఉద్యమమా?"

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 (యు.ఎన్.ఐ)

దేశంలోని వివిధ ప్రాంతాలలో కొంత కాలంగా విద్యార్థుల దౌర్జన్య కాండకు చైనీస్ రెడ్ గార్డ్‌ల కార్యకలాపాలకు మధ్య పోలికలున్నట్లు ఒకానొక విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ వ్యాఖ్యానించారు.

కాను సలహా అని పేర్కొన్న ఒక విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఆందోళన ప్రారంభించడమే కనే భయంతో అయన తన పేరు బయటపెట్టవద్దని కోరారు.

వివిధ నగరాలలో జరుగుతున్న విద్యార్థుల ప్రదర్శనల మాటున ఒక పథకం దాగి ఉన్నదనే అనుమానాన్నియు, ఎన్ ఐ విలేకరితో ఇట్యూర్యాలో అయన వ్యక్తం చేశారు. పోలీసు బలగాన్ని నియంత్రిస్తానికి పాలనా మైనట్లుగా చూపి వారిని అసభ్యతిపాలు చేయాలనే పథకం ఈ ప్రదర్శనలకు మూలకారణం కావచ్చునని అయన అన్నారు. పోలీసులు ఇప్పటి వరకు "మితిమీరిన సంయమనం"తో మెలిగారని అయన పేర్కొన్నారు. మితిమీరినలపోలీసు చర్యలు అవి విద్యార్థులు గాయపడటం జరిగితాయన్న అపఖ్యాతి కలుగటం పోలీసులకు సమ్మతం కాలేదని అయన వివరించారు.

విద్యార్థుల ప్రమేయం విషయంలో తగిన జాగ్రత్త అవసరమని పోవటం రాజకీయ వాయకులు తలిదండ్రుల లోపమని అయన అన్నారు ఇప్పుడు జరుగుతున్న విద్యార్థుల ఆందోళనోద్యమానికి విద్యా విషయకమైన కారణమేమీ లేదు. మరోవోట ఎక్కడో పోలీసులు అత్యాచారాలు జరిపిస్తున్నది మినహా నిజానికి మరో కారణమేమి లేదు అని అయన అన్నారు.

రాజకీయపార్టీల మధ్య విభేదాలు అధికార పక్షంలోని ముఖ్యతగాదాలు విద్యార్థులలో ప్రతిబింబిస్తున్నాయని విద్యార్థులలోకూడా మంత్రివర్గములా తిరుగుబాటు ముఖ్యమైన రెండు వర్గాలున్నాయని అయన అన్నారు.

కేవలం అధ్యాపకులను తిప్పుపట్టిన దువల ప్రయోజనం లేదనీ, తమ పిల్లల విషయంలో తల్లి దండ్రులకు కూడా సమానంగా బాధ్యత ఉన్నదనీ ఆ విద్యావేత్త అన్నారు.

వీధులలో గోతుల వల్ల పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 6

మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలనా వ్యవస్థలో నేడు గోచరిస్తున్న మందకొడితనం మరికొంత కాలం పాటు కొనసాగినట్లయితే నగరంలోని రోడ్డు వాడకందార్లకు మృత్యుగవ్వాలుగా మారవచ్చును.

ఇటీవల కొంతకాలంనుండి పోలీసు శాఖాధికారులు ట్రాఫిక్ కంట్రోల్ నిబంధనలను కఠినంగా అమలుపరుస్తున్నప్పటికీ, రోడ్డు ప్రమాదాల సంఖ్య చెప్పుకోదగినంతగా తగ్గదు.

నగరంలో ట్రాఫిక్ ను క్రమబద్ధం చేయడానికి ట్రాఫిక్ పోలీసులు జరుపుతున్న కృషిని, కార్పొరేషన్ పరిపాలనాశాఖ నగరంలో రోడ్డు పై త్రవ్వకాలు జరిపి నిష్ప్రయోజనకరంగా చేస్తూంది. రోడ్డు పైకి వెళ్ళేందుకు మరమ్మతులేయని మూతవేయని డ్రైనేజి కాలువల సంఖ్య జాబితాలు పెరగడం మాత్రమేగాక, పుట్‌పాత్‌లపై కార్పొరేషన్ జరిపించే త్రవ్వకాలకు సంబంధించిన మరమ్మతు పనులు పూర్తిజరగడం లేదు.

రోడ్డుకు రెండు వైపులా రాళ్లు గుట్టలు లేకుండా నగరంలో ఏ ఒక్క రోడ్డుకూడా లేదు. అందువల్ల బస్సు వాహనాలు మొదలైనవాటి రాకపోకలకు, ఇబ్బంది కలగడం మాత్రమేగాక ప్రమాదాలకు ఈ పరిస్థితి కారణమౌతూంది. కాలినడక వెళ్లేవారికి ఇబ్బందులు తప్పడంలేదు.

కొన్ని నెలల క్రితం కార్పొరేషన్ ప్రారంభించిన పెక్కు పనులు మధ్యలో ఆగిపోయినాయి. హిమాయత్ నగర్ మెయిన్ రోడ్డుకు, రెండు ప్రక్కలత్రవ్వకపు పనులు జరిగినాయి. అక్కడి గోతులను పూడ్చడం మాత్రం పూర్తి కాలేదు పేరేందరాబాద్‌లో నిన్నటివరకు రోడ్డుపై కూడా ఇటువంటి పరిస్థితే గోచరిస్తుంది.

లింగంపల్లి బ్రిడ్జి

ఆరు సంవత్సరాల కాలంలో పెక్కు మార్పులు చేస్తూ చిట్ట చివరికి నిర్మాణ కార్యక్రమాన్ని పూర్తి చేసి ఈ యేడు సెప్టెంబర్ నెలలో లింగంపల్లి బ్రిడ్జిపై రాకపోకలకు ప్రారంభోత్సవం జరిపారు. మొదట 22 అడుగులు వెడల్పు గల రోడ్డును 66 అడుగులకు పెంచారు కాని విస్తరణ చేసిన 44 అడుగుల ప్రదేశాన్ని బ్రిడ్జి రోడ్డుతో సరిసమానంగా చేయకా చేయలేదు. కొత్తగా విస్తరణ జరిపిన 44 అడుగులలో రెండు వైపుల తలకి 22 అడుగుల మేర త్రవ్వారు. బ్రిడ్జిని దాట వలసిన భారీ వాహనాలు బస్సులు, ఈ లోపల పూర్వపు 22 అడుగుల రోడ్డు పైన చేసి ప్రయాణం చేయవలసివస్తూంది. ఈ బ్రిడ్జి విస్తరణ కార్యక్రమాన్ని పూర్తి చేసివదిలేసిన పెద్ద రోడ్డుపైగల ట్రాఫిక్ అవరోధాన్ని తొలగించడానికి చిలు కలుగుతుంది.

బ్రిడ్జి విస్తరణనిమిత్తం దాళాలు చేసిన అంచనామొత్తం ప్రభుత్వం మంజూరు చేసిన 4.82 లక్షలు రూపాయలు సొమ్ములో విస్తరణ చేసిన భాగాన్ని పేవ్‌మెంటు చేయడానికి అయ్యే ఖర్చు కూడా యిమిడిఉన్నట్లు కార్పొరేషన్ వర్గాలలో జరిపిన చర్చల వల్ల వెల్లడౌతూంది. ఈ పని పూర్తి కాకపోవడానికి కాంట్రాక్టులవారో తెలియడం లేదని, లింగంపల్లి బ్రిడ్జి నిర్మాణ ప్రస్తుత స్థితిలో వుండడాన్ని గురించి ప్రశ్నించిన వారు చెప్పారు.

రోడ అభివృద్ధికై బృహత్పథకం

హైదరాబాద్ డివిజనల్ కార్యాలయం యెదుట నిర్మించిన రోడవంటి వాటిని ఇలపెట్టక ముందుగా నగరంలో రోడ్లు అభివృద్ధికై ఒక బృహత్పథకాన్ని రూపొందించాలని పెక్కు సంవత్సరాల క్రితం మున్సిపల్ కార్పొరేషనకు సూచించారు.

నగరంలోని రోడ్ల నిర్వహణా పరిస్థితి దిగజారడానికిగల కారణాలలో రోడ నిర్మాణ కార్యక్రమాలు నిర్వహించే ఇంజనీరింగు శాఖాధికారులకు ఒప్పగించిన పెక్కు కొత్త పనులతో కార్యభారం కారణ అధికంగావడ మొకటియని కార్పొరేషన్ వర్గాలవారు చెప్పారు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గత 15 నెలల కాలం నుండి నగరాన్ని 'అభివృద్ధి చేయడానికి, రమణీయంగా రూపొందించడానికి' పెక్కు మాటల విధానాలు ప్రకటిస్తూ వచ్చింది. ఏ ఒక్క పండుగ దినం లేక సెలవు రోజైన ఆదివారం, శంకుస్థాపన లేక ప్రారంభోత్సవం నోచుకోకుండా పోలేదు

ఈ కార్యక్రమాల వల్ల కార్పొరేషన్ పరిపాలనా వ్యవస్థను మూలుగా నిర్వహించ వలసిన నిర్దుష్ట విధుల నిర్వహణ పట్ల శ్రద్ధ వహించడానికి వ్యవధి లేకుండా పోయింది.

ఇందిరాగాంధీకి ఖాట్మండూలో పౌర సన్మానం

ఖాట్మండూ అక్టోబర్ 6 (పిటిఐ)

విశాలాల పరిష్కారానికి బలప్రయోగానికి పాల్పడెపద్ధతిలో భారత దేశానికి విశ్వాసంలేదని అయిత ఇరుగు బలప్రయోగానికి పూనుకుంటే భారత దేశం ప్రతిఘటిస్తుందని ప్రధానిఇందిరాగాంధీ నిన్న ఉద్ఘాటించారు.

ఖాట్మండూ పురపాలక సంఘం సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ అమె పై విధంగా అన్నారు.

ఇతర దేశాల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను, తమ అభిష్టానుగుణమైన పద్ధతులను మార్గాలను ఎన్నుకోవడానికిఅయా దేశాలకుగల హక్కును భారత దేశం మన్నిస్తుందని ఇతర దేశాల ఆంతరిక వ్యవహారాలలో భారతదేశం జోక్యం చేసుకోదని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

శాంతియుత సహజీవనం, శాంతి సహకార విధానాలలో భారత, నేపాల్ దేశాలకు దృఢ విశ్వాసంకలదని, కొన్ని దేశాలకు ఈ విధానంలో విశ్వాసంలేదని పైగా ఇతర దేశాలపై తమ పెత్తనాన్ని బలవంతంగా రుద్దడానికి ప్రయత్నిస్తున్నాయనీ అమె అన్నారు.

నేపాల్ ప్రజల సంక్షేమం నేపాల్ అభివృద్ధి విషయంలో భారత దేశం శ్రద్ధ వహిస్తుందని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటించగానే ప్రజలు పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేసారు

అక్షమ్యగాలక చుచిగ్రహాలు నేపాలీ పట్టణాలలోవలు శ్రీమతి ఇందిరాగాంధీకి బహూకరించారు.

పోర్చుగల్‌తో గోవాంగో తెగతెంపులు

కెన్బెరా అక్టోబర్ 6 (పిటి)

పోర్చుగల్ తో దౌత్య సంబంధాలను గోవాంగో తెగతెంపులు చేస్తున్నది.

దసరా సందర్భంగా
అన్ని రకాల చీరలపై
10% నుంచి 20% వరకు తగింపు

Sarees Land.

షీరీ బాగ్, గాంధీ మెడికల్ కాలేజి ఎదుట, హైదరాబాదు ఫోన్: 55444

ఒక శుభవార్త త్వరపడండి!
అమూల్యమగు ఈ అవకాశంసద్వినియోగంచేసుకోండి!
శ్రీ సాయిబాబా ప్రసన్నత



హోటల్ బృందావనము, రూం: 48
ఫోన్ నెం: 44581

ఆంధ్ర ప్రఖ్యాతి జ్యోతిష్కులు నగరానికి వచ్చియున్నారు.

వీరు అక్టోబర్ 9 తేదీన అదివారం సాయంత్రం 5 గంటల వరకే యుందురు

వీరు ముఖముచూచి అద్భుతముగా జ్యోతిష్యము చెప్పగలరు. హస్తము చూచి జాతకములు వ్రాయుట, చూచి చెప్పుటలో బహు మేధావులు. వీరి ప్రత్యేకత: గ్రహశాంతి గ్రహశాంతులు, దుష్టగ్రహ పీడ అష్టగ్రహశాంతియుటలో అరితేరిన నిపుణులు. వీరు అత్యాశ్చర్యకరమైన తమ రేఖామంచి దైవప్రసాదము ఇచ్చినయెడల సర్వరోగములు విధాతి నివారణ మగును.

వీరు భక్తులకోరికపై హైదరాబాదు నగరములో 9వ తేదీవరకే యుందురు. తదుపరి విమానములో బెంగుళూరు చేరుదురు.

టి. లక్ష్మీనరసింహశాస్త్రి కరిరి. అనంతపురం జిలా

జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ స్వీకారోద్యమం

సందర్భంగా

66 అక్టోబరు 7వ తేదీన సాయంత్రం
5-30 గంటలకు

గాంధీభవనం ఆడిటోరియంలో
(హైదరాబాదు)

బహిరంగ సభ

రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రముఖ నాయకులు ఉపన్యసిస్తారు

ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనవలసి విజ్ఞప్తి

టి. రామచంద్రరావు
డైరెక్టరు
సమాచార పౌరసంబంధశాఖ
హైదరాబాదు

హైదరాబాద్ మ్యునిసిపల్ కార్పొరేషన్
డ్రయినేజ్ డివిజన్

టెండర్ నోటీసు

దిగువ తెలిపిన పనులకు సీలువేసిన టెండర్లను నిర్ణీత ఫారములలో సీలు వేసిన టెండర్లు 15-10-66వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు తీసుకోబడి అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు తెరువబడును. ధరావతు మొత్తాన్ని వర్కర్ గట్టలో వున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లో జమచేసి పదరు రశీదును టెండరుతోపాటు పంపాలి.

టెండరు షెడ్యూలులోనం దరఖాస్తులు 14-10-66వ తేదీవరకు తీసుకోబడును. టెండరు షెడ్యూలు ఖరీదును చెల్లించినట్లు రశీదును చూపించి టెండరు షెడ్యూలును దిగువ పట్టికలో చేసిన జారీనుంచి 13-10-66, 14-10-66 తేదీలలో పొందవచ్చును

ఏ కారణం చూపకుండా ఏ టెండరునైనా భాగాని లేక అన్నిటినీ గాని తృణీకరించడానికి స్థాయీ సంఘానికి సర్వాధికారాలున్నాయి.

వివరాలు	అంచనా మొత్తం	ధరావతు మొత్తం	టెండరుఫారం ఖరీదు	కాల పరిమితి
	రు.	రు.	రు.	
1 అజంపురలో 16-7-866/1 నెంబరు నుంచి ఎస్ డబ్ల్యు డ్రెయిన్ ను నిర్మించుట	8,860	84/-	8/-	1 నెల
2. సోమాజిగూడాలో బ్లాక్ నెం 1 బ్లాక్ లో ఎక్స్‌టర్నల్ డ్రయినేజ్-సీవర్ ను వేయుట	6,600	160/-	8/-	"
3 -డిటో-ఎస్ డబ్ల్యు. డ్రెయిన్ నిర్మాణం	7,400	170/-	4/-	2 నెలలు
4 మలక్ పేటలో పెట్రోల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో-అపరేటివ్ హౌసింగ్ సొసైటి లే బ్లాక్ లో ఎక్స్‌టర్నల్ డ్రయినేజ్ సీవర్ ను వేయుట	7,580	172/-	4/-	"
6. నల్లకుంటలో 2 సీట్ల బాత్‌రూము నిర్మాణం	8,850	84/-	8/-	1 నెల

కె ఎస్ వెంకటాచారి
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
డ్రయినేజ్ డివిజన్, ఎమ్.ఎ.హెచ్.

చాయిల్ పహా
హైదరాబాద్

ఆకాశవాణి

శనివారం
8-10-1966

హైదరాబాద్-ఎ
405.4 మీ. 740 కిలోహెర్జ్
ఉ 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మా కిత్తముక్తావళి 6-50 వాద్య గోష్ఠి: నిలయవిద్వాంసులు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 నిలయవిద్వాంసుడు: క్లారినెట్ 7-45 మంగళ సంగీత 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 విజయవాడ వలె 9-00 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.
మ: 11-45 ఉన్నత పాఠశాలకు (ఉర్దూ) 12-05 ప్రసార సమాప్తి.
మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 తరుణభారతి యువజనుల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రపత్రికా 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, 2-10 ఉర్దూలో వార్తలు 2-20 చహాల్ పహాల్ ఉర్దూలో కదంబ కార్యక్రమము 3-00 కన్నడ శ్రోతలకు 3-15 మరాఠీ శ్రోతలకు 3-30 వాతావరణం 4-00 ప్రసార సమాప్తి.
సా: 5-30 సాయంకాల ప్రకటనలు 5-35 విజయవాడవలె 6-00 ఆంగ్లములో వార్తలు 6-06 ప్రాంతీయ వార్తలు ఉర్దూ (హైదరాబాద్ కడపలు మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ముఖ్య పత్రికటనలు విరామ సంగీతం 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-30 విజ్ఞానశాస్త్రసమితి డా॥ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి 7-45 బాలికా (విజయవాడ నుండి రిలే) 8-00 ప్రసంగం హిందీ 8-10 పరిశోధనపత్రం 8-20 పుస్తకపరిచయ (ఉర్దూ) 8-40 చిత్రసీమ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము 11-00 ఆంగ్లములోవార్తలు 11-05 హిందీలో వార్తలు 11-10 వాతావరణ సూచన అవగాహనమవ. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప
833.8 మీ (900 కిలోహెర్జ్)
సా: 6-30 నుండి 10-40 వరకు శనివారములు మాత్రము
సా: 6-30 నుండి రా: 11-15 వరకు

విశాఖపట్నం
822.6 మీ (980 కిలోహెర్జ్)
సా: 6-30 నుండి రా: 11-05 వరకు

89.42 మీ (3355 కిలోహెర్జ్)
(హైదరాబాద్ మాత్రమే)
ఉ 6-00 హైదరాబాద్ వలె 7-45 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోహెర్జ్)
8-00 హైదరాబాదు వలె 9-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.
42.02 మీ (7140 కిలోహెర్జ్)
(హైదరాబాద్ మాత్రమే)
11-45 నిలయ విద్వాంసుడు క్లారినెట్ 12-05 ప్రసార సమాప్తి
మ: 12-30 హైదరాబాద్ వలె 2-10 చిత్రసీమ 2-30 వేణుకుంజం సంగీత క

సమితులను రద్దు చెయ్యాలని స్వతంత్ర పార్టీ ప్రతిపాదన

హైదరాబాద్, అక్టోబర్ 6 (పి.టి.ఐ.)

రాష్ట్రంలో పంచాయతీ సమితులను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ వార్షిక సమావేశంలో అధ్యక్షులు ఈ సమావేశం శ్రీశాకుళంలో అక్టోబర్ 1, 2 వ తేదీలలో జరిగింది.

"కాంగ్రెస్ నిర్లక్ష్యం. ప్రభుత్వమునకు సుస్థిరత్వం కలిగించవలసిన సూత్రమే పంచాయతీ సమితి చట్టమునకు రూపకల్పన చేసినట్టు" తమ పార్టీ అభిప్రాయపడుతూందని, స్వతంత్ర పార్టీ వార్షిక సమావేశంలో ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఆమోదించిన తీర్మానాల సారాంశాన్ని, పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు చేదు ఇక్కడ పత్రికలకు విడుదల చేశారు.

వయోజన ఓటింగు ప్రాతిపదికపై జిల్లాపరిషత్తుల ఎన్నికలు సత్వరమే జరగాలని ఈ తీర్మానంలో కోరారు. ప్రస్తుతం అమలులో ఉన్న పరోక్ష ఎన్నికల వల్ల, పంచాయతీ సమితుల అధ్యక్షులు పలుకుబడుల ఒత్తిడులకు, గురియయ్యే అవకాశాలు ఉన్నాయని ఈ తీర్మానంలో వివరించారు.

పార్టీ మేనిఫెస్టో, రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పక్షులు జిల్లాపరిషత్తుల ఎన్నికలలో పాల్గొనకూడదని ఈ తీర్మానంలో చెప్పారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితిని, పక్షపాత వైఖరిని పరిశీలించి అక్టోబర్ 2 న మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆ రోజే కొత్త పార్టీ మరొక తీర్మానం ఆమోదించింది.

పదవీ విరమణ జరుపుతున్న కాంగ్రెసేతర పార్టీ ప్రజాపక్ష నిర్వర్తించవలసిన విధులలో విఫలమైందని, అధికార దుర్వినియోగం చేసిందని ఈ తీర్మానంలో చెప్పారు. లంచగొండితనం మితిమీరిపోయింది. పెక్కు దైవందిన సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం సంపూర్ణంగా విఫలం గావడం మాత్రమేగాక బాటిక్ తోడుగా అనేక కొత్త సమస్యలను ఉత్పన్నం చేసింది.

"కాబట్టి ప్రజలు రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్‌కు పదవీచ్యుతి కలిగించాలని" ఈ తీర్మానంలో విశదీకరించారు.

ఆహారధాన్యాల ప్రభుత్వ సంస్థ పునర్వ్యవస్థీకరణ

కైతుల వాణిజ్య వర్గాల వినియోగదార్ల ప్రతినిధులతో ఆహారధాన్యాల ప్రభుత్వసంస్థను పునర్వ్యవస్థీకరించాలని కోయితూ స్వతంత్రపార్టీ మరొక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సంస్థకు సంపూర్ణస్వయం పరిపాలనాధికార ప్రతిపత్తి వుండాలని దైనిక కార్యకలాపాల నిర్వహణలో ప్రభుత్వ కంట్రోళ్ళ ఒత్తిడికి అతీతంగా వుండాలని కోరింది.

ఈ సంస్థను దాదాపు సహకార వ్యవస్థగానే రూపొందించాలి. ఈ సంస్థా పరమైన కార్యకలాపాలతో సంబంధం గల అన్ని పార్టీలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి.

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో పర్వదినాల కాటక పరిస్థితిని పురస్కరించుకొని స్వతంత్రపార్టీ వార్షిక సమావేశంలో వేరొక తీర్మానం ఆమోదించారు. కాటక ప్రాంతాలలో నివశించే ప్రజల అవసరాలకు సరిపోయే ప్రమాణంలో ఆహారధాన్యాలు అక్కడికి పంపాలని సహాయక శర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

అమెరికా విదేశ సహాయ బిల్లులో కోత

వాషింగ్టన్, అక్టోబరు 6 (రాయిటర్)

భారత, పాకిస్తాన్‌లకు సైనిక సహాయం అందజేసే కార్యక్రమాన్ని తగ్గించ ప్రారంభించకుండా చూడండి కాంగ్రెస్ విదేశ సహాయబిలు మొత్తంలో 11 కోటి డాలర్ల మేర మొత్తాన్ని అమెరికా సెనేట్ తగ్గించింది.

దీనివల్ల భారత పాకిస్తాన్‌లకు సైనిక సహాయం అందజేయలేకపోవడమేగాక వర్ధమాన దేశాలకు అప్పునిచ్చే విధానాలు అమ్మగలిగేలా కూడా అమెరికాకు తగ్గుతుందని సెనేట్ సభ్యుడొకరు చెప్పారు.

గత సంవత్సరం భారత పాకిస్తాన్ మధ్య సంఘర్షణ జరగకపోవడం వల్ల ఆ రెండు దేశాలకు అమెరికా సైనిక సహాయం నిలిపివేసిన విషయం పాఠకులకు విదితమే.

సెనేట్ ఆమోదించిన ప్రకారం మైతే అభివృద్ధి పథకాల వర్ధమాన అర్థికపరిపక్వతలో 298 కోట్ల డాలర్ల మేర అమెరికా సహాయం అందజేయవలసి ఉంటుంది

కలకత్తా ఆంధ్రుల గణేశ్ మహోత్సవాలు

కలకత్తా, అక్టోబరు 6

విశాల కలకత్తా ఆంధ్ర మిత్ర అధ్వర్యాన గత నెల 18 నుండి 21వ తేదీ వరకు అతి వైభవంగా గణపతి పూజా మహోత్సవాలు జరిగాయి. సిద్ధార్థ పూర్ సెంద్ర స్థలంలో అతి సుందరంగా నెలకొల్పబడిన ప్రత్యేక మందిరంలో మూడు పుత్సవాలు జరిగాయి. వేలాది ఆంధ్రులు ఆంధ్రేతరులు పాలుగు రోజులపాటు జరిగిన కార్యక్రమాలకు హాజరై వీటిని జయప్రదం చేశారు. ప్రఖ్యాత వంగకవి శ్రీ సంతోష్ పాలీ నిర్మించిన విలువైన విఘ్నేశ్వరుని విగ్రహం వేలుపూరి ప్రజల నడుమ నిలిచింది.

మొదటి రోజు పాయంత్రం రవీంద్ర భారతి ప్రొఫెసర్ శ్రీ ఎన్ వేంకటరావుగారి శిష్యులు కుమారి పద్మిని కుమారి విద్యల భరతనాట్య ప్రదర్శనం ఆంధ్రేతరుల వెంకటగానం ఆకట్టుకుంది. రెండవ రోజున యు కార్ ఆర్కెస్ట్రా వారిచే వాద్య సంగీతం. సంస్కృతి సమాజ్ వారిచే "భజంత్రీలు" నాటక నాటిక ప్రదర్శనం, చలనచిత్ర ప్రదర్శనం యేర్పాటుచేయబడ్డాయి. మూడవ రోజున పామనగర్ శ్రీ వర్ధనమహోత్సవంలో సమాజం వారిచే శ్రీ పాదకృష్ణమూర్తి శాస్త్రిగారిచే రచించబడిన "పిలకొబ్బిలి" చారిత్రక నాటకం అతి మనోజ్ఞంగా ప్రదర్శించబడింది. అత్యున్నత స్థాయిలో జరిగిన కళాత్మక నటకుల గాత్రం ప్రత్యేకంగా పేర్కొనదగినది.

విశాల కలకత్తా ఆంధ్ర సమితి కార్యదర్శి శ్రీ పి ఉపేంద్ర చంద్రచౌదరి వందన సమర్పణతో ఉత్సవాలు సమాప్తమైనాయి. చివరి రోజున జరిగిన విందు పూరేగింపు ఆంధ్రుల సంస్కృతి పాంచాలాలను వెల్లడిచేసింది

నిర్వాసులైన మహిళల సంక్షేమానికి పథకాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 6

మూర్తు పోస్తానాలో ఇళ్ళు కోల్పోయి ఈ దేశానికి తరలివచ్చిన మహిళలు, బాలల సంక్షేమానికిగాను ఇటీవల కొత్తగా అనేక పథకాలను ప్రవేశపెట్టారు. వీటిమేరకు ఆయా వ్యక్తులకు వృత్తి విద్యలను బోధిస్తారు హస్తకళల శిక్షణ ఇస్తారు. ఇందుకోసమే శిక్షణకు నడుపాయాలుగల ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటుచేస్తారు.

ఢిల్లీ పరిసరాలలో ఇలాంటి కేంద్రాలు అప్పుడే 18 పనిచేస్తున్నాయి. 1965లో ఇక్కడ కొత్తగా దాదాపు 617 గురికి వృత్తి విద్యలలో శిక్షణ యిచ్చి సహాయ పడుతున్నారు. ప్రస్తుత సంవత్సరంలో సుమారు 3 లక్షల 14 వేల రూపాయల ఖర్చుతో ఇటువంటి కేంద్రాలు మూడింటిని కొత్తగా ఏర్పాటుచేయ సంకల్పించారు. వీటిలో రెండు ఉత్తర ప్రదేశ్‌లోనూ, ఒకటి పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని పేరు వేరు సంస్థలకు గ్రాంట్లు రూపేణా ప్రభుత్వం సహాయపడింది

పరిశోధనలకై అధ్యాపకులకు గ్రాంట్లు

న్యూఢిల్లీ, అక్టోబరు 6

మానవ విజ్ఞానశాస్త్రం, విజ్ఞాన శాస్త్రం, సాంఘిక శాస్త్రంలో పరిశోధనలు జరపగలందులకై, విశ్వవిద్యాలయాలు కళాశాలలలో పనిచేస్తున్న 127 మంది అధ్యాపకులకుగాను, విశ్వవిద్యాలయాల ద్రవ్య సహాయక సంఘం 1 లక్ష 8 వేల 500 రూపాయలు కేటాయించింది. 1966-67 సంవత్సరంలో ఈ విధంగా డబ్బు కేటాయించడం ఇది రెండోసారి.

27.8 కోట్ల విలువచేసే చేతయారి వస్తువుల ఎగుమతి

న్యూఢిల్లీ, అక్టోబరు 6

1965-66లో 27 కోట్ల 80 లక్షల రూపాయలు విలువచేసే చేతయారి వస్తువులు దేశం నుంచి ఎగుమతి అయ్యాయి. 1964-65లో 25 కోట్ల 40 లక్షల రూపాయలు విలువచేసే చేతయారి వస్తువులు మాత్రమే ఎగుమతి అయ్యాయి. ఈ సంవత్సరం - వ్యవసాయేతర వస్తువుల వంటి విలువైన కాటు దాదాపు వాటితో సమానమైన విలువగల కాళ్ళు పరిశ్రమ అధికంగా ఎగుమతి అయ్యాయి కాలువలు, చెక్కపామల ఎగుమతి కూడా పెరిగి దిగుమతి విలువ దుస్తుల వస్తువుల ఎగుమతిలోనుంచి తగ్గింది.

దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు శతజయంత్యుత్సవాలకు ఈ నెల 2వ తేదీ నరసరావుపేటలో నిర్వహించిన భారతిలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పాల్గొని పుష్పగుచ్ఛం అందజేస్తున్నారు. పక్కన అసెంబ్లీ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. ఉత్సవకమిటి అధ్యక్షులు కౌన్సిల్ చైర్మన్ శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు చిత్రంలో ఉన్నారు.

చెకోస్లావేకియాలో భారత రాయబారిగా ధమీజా నియామకం

న్యూఢిల్లీ, అక్టోబర్ 6

చెకోస్లావేకియాలో భారత రాయబారిగా శ్రీ జగన్నాథ్ ధమీజాను శ్రీ ఎం. వి. మాథూర్ స్థానే నియమించారు. విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖలో సయుక్త కార్యదర్శిగాను, చీఫ్ ఆఫ్ ప్రోటోకాల్‌గాను శ్రీ జగన్నాథ్ ధమీజా ఇటీవల దాకా పనిచేశారు. శ్రీ ధమీజా త్వరలోనే కొత్త పదవిలో ప్రవేశిస్తారని అనుకుంటున్నారు.

చారిత్రక రికార్డుల సంఘ సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 6

భారత చారిత్రక రికార్డుల సంఘ సమావేశం ఈనెల 7వ తేదీ నుంచి 9వ తేదీవరకు న్యూఢిల్లీలో ఢిల్లీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యం క్రింద జరుగుతుంది. విద్యా మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఏ. ఎల్. శిర్వాల్, ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఏ. డి. దేశ్‌ముఖ్, ప్రతినిధులకు స్వాగతం చెప్పుతారు.

ఈ సందర్భంలో చారిత్రక పత్రాల ప్రదర్శనం ఒకటి యేర్పాటుచేస్తారు. దీనిలో ప్రదర్శించబడుతుంది. రికార్డుల, ముద్రలు పత్రాలు 9 రాష్ట్రాలు రెండు విశ్వవిద్యాలయాలు మొదలైనవి పాటిస్తుంటాయి. ఈసారి గోపాల కృష్ణగోఖ్లే శతాబ్ద్యుత్సవాలు జరుగుతున్నాయి. కాబట్టి జాతీయ పురాతన పత్రాలయం, జాతీయోద్యమానికి సంబంధించిన పత్రాలను ప్రదర్శిస్తున్నది.

శాస్త్రీయ పద్ధతిలో మద్రాసులో పారిశ్రామిక పరిశోధన ఏర్పాటు

శ్రీ కామోదరం సంజీవయ్య సూచన

మద్రాసు, అక్టోబరు 6

దేశంలో చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధిని గురించి వివరించేందుకుగాను శాస్త్రీయమైన పద్ధతిలో ప్రదర్శన ఏర్పాటు కేంద్రాలలో మద్రాసు రాజధానిని ఢిల్లీ, బొంబాయి బెంగుళూరు నగరాలలో ఇటువంటి ప్రదర్శనలు ఇప్పటికే ఉన్నాయని కలకత్తా కాన్పూర్ లలో ముప్పదు ఇటువంటివి ఏర్పాటు చేస్తారని. దేశంలో చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధిని వివరించే దేశ శాశ్వతమైన పటం మద్రాసులోని ప్రదర్శనమందు కూడా గుర్తించడం జరిగిందని వేడు ఇక్కడ ఈ పారిశ్రామిక ప్రదర్శనను ప్రారంభిస్తూ కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ కామోదరం సంజీవయ్య తెలియచేశారు. ఆయన ప్రారంభోపన్యాసంలో మున్ముందు ఇలాంటివి కొన్ని కేంద్రాలలో ఇలా శాశ్వతమైన పద్ధతిలో ప్రదర్శనలు ఏర్పాటు అవుతాయనీ పారిశ్రామిక ఉత్పత్తి పెంపుదలకు చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి మూలంగా కూడా ఎంతో దోహదం అరిగిందని, వీటి మూలంగా అనేక మంది ఉపాధిలభించిందని యంత్రాలపిడిభాగాల ఉత్పత్తిపెరిగి గాజుతగిలిమాలు వాస్తమే అయినా దేశంలో పెద్ద పరిశ్రమలు అన్నింటిలోనూ ఆధునాతన యంత్రభాగాలు మొదలైన వాటిని చిన్నతరహా పరిశ్రమలలోనే తయారు చేసి పరిశ్రమలు తయారు అవుతున్నదనీ ప్రయివేటు రంగంలో యంత్రభాగాలు విడిభాగాలు తయారు అవుతున్న కేంద్రాలలో మద్రాసు ప్రధానమైనదని ప్రణాళికలలో చిన్న తరహా పరిశ్రమలకు క్రమంగా ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ వచ్చారని ఇదునిమిత్తం చతుర్థప్రణాళికలో రూ 165కోట్లు కేటాయించారని పలికి గా చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి శీఘ్రతరం గా కొనసాగుతుందని ఆశిస్తున్నారని కూడా ఆయన తెలియచేశారు.

ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై అనుమానాలకు ఆస్కారం లేని హామీ ఇవ్వాలి

రాష్ట్ర స్వతంత్ర పార్టీ వార్షిక సమావేశం అభ్యర్థన

హైదరాబాద్, అక్టోబర్ 6 (పి.టి.ఐ.)

విశాఖ ఉక్కు కర్మాగారం స్థాపన గురించి తుది నిర్ణయం జరిగినపుడు ఆంగ్లో-అమెరికన్ నిపుణుల బృందం సిఫార్సు చేసిన ప్రకారం అది విశాఖపట్నం వద్దనే నెలకొల్పబడగలదని కేంద్ర ప్రభుత్వం వారికి హామీ ఇవ్వాలని రాష్ట్ర స్వతంత్ర పార్టీ కోరింది.

ఈ నెల ఒకటి రెండవ తేదీలలో శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షతన జరిగిన పార్టీ వార్షిక మహాసభ ఆమోదించిన తీర్మానం పాఠాలాన్ని ఉపాధ్యక్షుడు శ్రీ పి. రాజగోపాల నాయుడు నేడిక్కడ పత్రికలకు విడుదల చేశారు.

ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన సమస్యపై యావదాంధ్రులూ ఆందోళన చెందుతున్నారని శ్రీ రాజగోపాలనాయుడు చెప్పారు.

విశాఖపట్నం వద్ద ఉక్కు ఫ్యాక్టరీని స్థాపిస్తారని నార్వేయ ప్రధాని లాల్ బహదుర్ శాస్త్రి హామీ ఇచ్చి ఉన్నారని వాలుగవ ప్రణాళికలో కానీ లేదా ఐదవ ప్రణాళికలో కానీ ఈ ఫ్యాక్టరీ స్థాపన గురించి తుది నిర్ణయం గైకొన్నప్పుడు మరొక్కటా కాకుండా విశాఖపట్నంలో మాత్రమే ఫ్యాక్టరీని నెలకొల్పాలని ఆ తీర్మానంలో కోరారు.

జర్నలిస్టుల వేజ్‌బోర్డు ప్రతిపాదనలు త్వరలో ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 (యు. ఎన్. ఐ)

వర్కింగ్ జర్నలిస్టుల వేతనాలు కరువుభత్యం ఎత్తమేరకు పెంచాలనే విషయంపై నివేదిక కాత్కాలిక ప్రతిపాదనలు వేజ్‌బోర్డు త్వరలో ప్రకటించనున్నట్టు తెలుస్తున్నది.

ఈ నెల 8వ తేదీన 10 వ తేదీన వేజ్‌బోర్డు బొంబాయిలో సమావేశం కానున్నది.

సైనికోద్యోగులకు డెప్యుటేషను అలవెన్సు రద్దు

న్యూఢిల్లీ, అక్టోబర్ 6

సైనికశాఖ ఉద్యోగులు పౌరశాఖలలోని ఉద్యోగాలకు, రక్షణశాఖ క్రిందనున్న ఉద్యోగాలకు డెప్యుటేషనుపై వెళ్ళే సందర్భాలలో వారికి ఇస్తున్న అందుకు ప్రత్యేక భత్యం ఇవ్వరు. ఈ ఉత్తరువులు 1966 సెప్టెంబరు 15వ తేదీ నుంచి అమలులోకి వచ్చాయి అంటే ఆ రోజు నుంచి డెప్యుటేషనుపై వెళ్ళే ఉద్యోగుల విషయంలో ఈ ఉత్తరువులు వర్తిస్తాయి, అవాటికి డెప్యుటేషనుపై ఉండి డెప్యుటేషను పొడిగింపులోనూ దరఖాస్తు పెట్టుకొన్నవారి విషయంలో ఈ ఉత్తరువులు వారు అలా దరఖాస్తు చేసినప్పటికీ వారి అమలుపరచడం జరుగుతుంది పొదుపు చర్యగా ఇటువంటి ఉత్తరువులు అమలు పరుస్తున్నారు.

పెకింగ్ విధానాలపై వియత్నామ్ పరిశీలన

అమెరికా విదేశాంగ మంత్రి వివరణ

న్యూయార్క్, అక్టోబరు 6

"కమ్యూనిస్టు చైనా తన ప్రాబల్య విస్తరణ మార్గాన్నే అనుసరిస్తూనే ఉంటుందో, లేక అంతర్గత సమస్యల పరిష్కారానికే శ్రద్ధవహిస్తూ ఉంటుందో వియత్నామ్ యుద్ధాన్ని కేవలం దురాక్రమణ నిరోధక శక్తి ప్రదర్శనగా మాత్రమే కాక, కమ్యూనిస్టు చైనాతో సహా దూరప్రాచ్యం అంతటి విశాల ప్రభావం చూపే యత్నంగా చూడవలసిన పని అభిప్రాయం" అని కూడా చెప్పారాయన

"అన్నిటికంటే ముఖ్యమైన దేమిటంటే, కమ్యూనిస్టు చైనాలో సంగతులను అమెరికా అలా జాగ్రత్తగా పరిశీలిస్తూండవలసిన సమయం ఇది. మన విధానాలవేమి. కాబాలవేమి విలేకరులు ఎక్కువగా కావలసినట్లు మార్చుకోవటం పెకింగు విధానాలలో మంచికి గానీ, చెడ్డకుగాని మార్పు వచ్చిన సూచనలు కనుపించగానే బాటికి తగిన రీతిని ప్రవర్తించడానికి సిద్ధంగా ఉండాలి" అని శ్రీ జాన్సన్ అన్నారు.

న్యూయార్కులో జరిగిన దూరప్రాచ్య-అమెరికా వాణిజ్య పారిశ్రామిక సమితి సమావేశంలో ఆయన చదివిన ఉపన్యాసంలో ఈ విషయాలు పేర్కొన్నారు.

కమ్యూనిస్టు చైనా ప్రజలలో తిరిగి స్నేహ పూర్వక సంబంధాలను ఏర్పాటు చేసుకోవటానికి అవకాశంలేదు అమెరికా ప్రజలకు, ప్రభుత్వానికీ సంతోషం కలిగించేది మరేదీ ఉండదని ఆయన పొక్కి చెప్పారు. "రైతు అమెరికాలు సమాధానపడే అవకాశాలు సన్నిహితమే కమ్యూనిస్టు చైనా అదే పనిగా, నిరాకరించే విధానాలను అనుసరిస్తున్నది"

దూర ప్రాచ్యంలో తన మిత్ర దేశాలను తనతో కలిపి ఉన్న దేశాలను అమెరికా విడిచిపెడదలచుకోలేదని ఆయన స్పష్టం చేశారు అయితే, ఆసియా దేశాల శాంతి, సౌభాగ్య, సుస్థిరతల్ని ఇద్రతల అత్యంత సాధనకోసం కృషి చేసే ఏ దేశంతోనైనా సరే సహకార పద్ధతులతో కలిసి పనిచేయడానికి అమెరికా సిద్ధమే నని కూడా శ్రీ జాన్సన్ చెప్పారు.

"కమ్యూనిస్టు చైనీయుల సహకారం లేనిదే ఈ లక్ష్య సాధన జరుగదు. చైనా ప్రజానీకం ఇది తమకు కూడా ప్రయోజనకరమనే సంగతిని చివరకు గ్రహించగలుగుతారని భావిస్తున్నాను" అని శ్రీ జాన్సన్ అన్నారు.

స్వతంత్ర ఆసియాలో ప్రాంతీయ శాస్త్రీయాభివృద్ధి గురించి శ్రీ జాన్సన్ చదివిస్తూ ఇలా అన్నారు. "ఈ దశాబ్దంలో ఆసియా సంగతి గొప్పగా మారిపోయేటట్టు చేస్తున్నవి రెండు ఉన్నాయి వాటిలో ఒకటి వియత్నాం యుద్ధం బహుశా అతిగానూ ముఖ్యమైన విషయం ఇండోనేషియాలో కమ్యూనిస్టు ఉపద్రవం గతించడం.

నిజమైన స్వాతంత్ర్యాన్ని అనుభవించాలంటే కమ్యూనిస్టు ప్రాబల్యాలలో ఉండకూడదనే నియమాన్ని ఇండోనేషియా గ్రహించిందన్నా రాయన ఇలా అన్నారు.

తమ జాతీయ లక్ష్యాలకు స్వాతంత్ర్యానికి కమ్యూనిజంతో పరిపడదని వర్ధమాన దేశాలు అంతకంతకు ఎక్కువగా గ్రహిస్తున్నాయి

జపానులో అమెరికా నూతన రాయబారిగా శ్రీ జాన్సన్‌ను నియమించడాన్ని అమెరికన్ సెనేటు ఇటీవలే ధ్రువపరిచింది. దూరప్రాచ్య దేశాల మధ్య ఇతోధిక సహకారం పొంగడానికి ఇటీవల మొదటిసారిగా అనేక ముఖ్య కార్యాలు జరిగాయన్నా రాయన.

వాటిలో మొట్టమొదటిది అతి ముఖ్యమైనది ఏమిటంటే కొరియా-జపాన్ ఒడంబడిక" ని వివరించి ఆసియా అభివృద్ధి బ్యాంకు స్థాపన, అగ్నేయాసియా దేశాల సంస్థ తిరిగి పనిచేయడం ఆసియా పసిఫిక్ కౌన్సిల్ స్థాపన, ఆర్థికాభివృద్ధి గురించి జకార్తాలో జరిగిన సమావేశం మొదలైన వాటిని ఆయన పేర్కొన్నారు.

అమెరికా నుంచి తక్కువగా సైనిక ఆర్థిక సహాయం పొందుతూ ఈ దేశాలు తమ భవిష్యత్తును తామే రూపొందించుకొనే సుదినం దగ్గర పడడానికి ఈ సంస్థలు విధిగా ప్రోత్సాహమివ్వగలవన్నా రాయన.

ఉక్కు ఫ్యాక్టరీ విశాఖలోనే

రాష్ట్ర స్వతంత్ర పార్టీ వార్షిక సమావేశం తీర్మానం

హైదరాబాద్, అక్టోబర్ 6 (పి.టి.ఐ.)

విశాఖపట్నం వద్ద ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించవలసిన సమయంలో ప్రధాని లాల్ బహదుర్ శాస్త్రి హామీ ఇచ్చి ఉన్నారని వాలుగవ ప్రణాళికలో కానీ లేదా ఐదవ ప్రణాళికలో కానీ ఈ ఫ్యాక్టరీ స్థాపన గురించి తుది నిర్ణయం గైకొన్నప్పుడు మరొకటా కాకుండా విశాఖపట్నంలో మాత్రమే ఫ్యాక్టరీని నెలకొల్పాలని ఆ తీర్మానంలో కోరారు.

మనదేశపు నౌకలో కందెన తైలం దిగుమతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 6

వచ్చేయేడు వీధులలో ప్రాంతంలో అమెరికా అధ్యక్షుడాన గల చమురు సరఫరా నుంచి 20,000 టన్నుల కందెన తైలాన్ని ఒకేదఫాగా భారత దేశానికి దిగుమతి చేసుకునే అయితే పిప్పింగ్ కంపెనీ నెదిన ఓడ యమ్. వి బీలావతి జయంతికి అప్పగించారు. మన దేశానికి కొదిన ఒకానొక ఓడ భారత యేతర కందెన తైలాన్ని ఈ దేశానికి దిగ వేయడం ఇదే మొదటిసారి. ఇందువల్ల విదేశీ మారక ద్రవ్యం చాలా ఆదా అవుతుంది కూడా.

ఖనిజాలూ, లేదా చమురుమూ భారీ ఎత్తున దేశవిదేశాలకు మన దేశానికి గల మూడు నౌకలూ, ఈ యమ్. వి బీలావతి జయంతి ఒకటి. దీనిలో గల ఒక ప్రత్యేకత ఏమిటంటే స్వల్పమైన ఏర్పాట్లతో పారి, కొంత ఖనిజాన్ని కొంతచమురుమూ కూడా ఈడ్చగలదాన్ గా చేయగలదు. ఖనిజాలను మన దేశం నుంచి ఎగుమతి చేసేందుకూ, చమురును విదేశాలనుంచి దిగుమతి చేసుకునేందుకు ఇలాంటి నౌకలు చక్కగా ఉపయోగపడతాయి ఎంతో విలువగల విదేశీ మారక ద్రవ్యాన్ని గడించడానికి అవి చాలా ఉపకరిస్తాయి.

గయ పట్టణంలో

గయ, అక్టోబర్ 6 (యు.ఎన్.ఐ)

విద్యార్థుల ఉద్యమం దృష్ట్యా నుందు జాగ్రత్త చర్యగా గయ పట్టణంలో ఊరేగింపులను నిషేధిస్తూ అధికారులు ఉత్తర్వు చేశారు. అక్టోబర్ 12 వరకు అమలులో వుండే ఈ ఉత్తర్వు ప్రకారం నలుగురుమించి ఒకచోట గుమికూడటం, అయుధాలు వెంటతీసుకు వెళ్ళడం కూడా నిషేధమే పట్టణంలోని కీలక ప్రదేశాలలో పోలీసుల కాపలా పెట్టారు.

గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం

రహదారుల అభివృద్ధికి కేటాయించిన నిధిలో 5వ వంతు ప్రత్యేకించాలని రాష్ట్రాలకు సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 యు.ఎన్.ఐ

కాలుగవ ప్రణాళికలో రోడ్ల అభివృద్ధికి కేటాయించిన మొత్తం నిధులలో కనీసం 20 శాతం మేర సేవా గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేకించాలని రాష్ట్రాలకు పాన్‌కింగ్ కమిషన్ సూచించింది

రోడ్ల అభివృద్ధి పథకాలను రూపొందించేటప్పుడు అనుసరించవలసిన మార్గాలను కూడా వివరిస్తూ రాష్ట్రాలకు పాన్ కింగ్ కమిషన్ ఇటీవల ఒక లేఖ వ్రాసింది.

వ్యవసాయోత్పత్తి అధికంగా ఉండే ప్రాంతాలకూ పారిశ్రామిక ప్రాంతాలకూ రవాణా సౌకర్యాలు అందించే రీతిలో రోడ్ల నిర్మాణ పథకాలను రూపొందించాలని కూడా కమిషన్ సూచించింది

పెద్ద పెద్ద నగరాలలో రోడ్లను విశాలపరచి మేరకు అభివృద్ధి పరచకపోతే మిగతా కార్యక్రమాన్ని అంతరు జాతీయ నిర్వహించవద్దని కమిషన్ సూచించింది

గోలకొండ టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి నిర్వహణ మెరుగుదల

హైదరాబాద్, అక్టోబర్ 6

గోలకొండలో గల టెలిఫోన్ ఆటో ఎక్స్‌ఛేంజిలో ప్రాంతికమైన కొత్త మార్పులు జరిపి ఎక్స్‌ఛేంజి నిర్వహణను మెరుగుపరచిన పద్ధతిలో ఆక్కడ టెలిఫోన్ వినియోగదారులు పాత పద్ధతికి వ్యతిరేకంగా కావలసిన నంబరు త్రిప్పి ఫోను చెయ్యడానికి వీలు కలిగింది. వీరు పూర్వం ముందు "9" కెంబరుకు ఫోనుచేసి అక్కడ నుంచి వారికి కావలసిన నెంబరు త్రిప్పి మాటాడవలసి వచ్చేది. ఇప్పుడీ అవసరం లేదు అందువల్ల 1966 ఆగస్టు నాటి టెలిఫోన్ డైరెక్టరిలో 157వ పేజీలో ఇచ్చిన ప్రత్యేక మార్పులను పాటించనక్కరలేదు. ఈ కొత్త మార్పు ఈ నెల 8 వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి అమలులోకి వస్తుంది.

వేరుసెనగ కాయలను వలిచే యంత్రం

లండన్, అక్టోబరు 6

గంటకు 112 పౌండ్ల వేరుసెనగ కాయలను వలిచే కొత్త యంత్రాన్ని బ్రిటన్‌లో ఒక సంస్థ నిర్మించినది. దీన్ని పనిచేయించడానికి నీలైన మరియు మైన యంత్రమిది.

అభివృద్ధికి ప్రైవేట్ పరిశ్రమల దోహదం

న్యూయార్క్ సమావేశంలో ఆసియా ప్రతినిధుల వివరణ

న్యూయార్క్, అక్టోబరు 6

వర్ధమాన దేశాల ఆర్థికాభివృద్ధికి సహాయపడేటందుకు ప్రపంచంలోనిభాగ్యవంతమైన దేశాలనుంచి పెట్టుబడి ధనం లభించేటందుకు "అంతర్జాతీయంగా గట్టి చర్య" తీసుకోవాలని గత మంగళవారం రాత్రి శ్రీ కటాచార్య ఇక్కడి సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో ఇండియా ప్రతినిధిగా ఆయన పాల్గొన్నారు. ఏ. హాల్ పాక్ అమెరికన్ వ్యాపారస్థులు మొదలైనవారు చర్చలు జరిపారు. ఈ సమావేశాన్ని జరిపించిన వ్యాపారసంస్థ అమెరికాకు స్వతంత్ర ఆదాయాలు మధ్య ఆర్థిక బాంధవ్యాన్ని పెంచివరుస్తూంటుంది

శ్రీ కటాచార్య అమెరికన్ వ్యాపారస్థులకు "మా ఆర్థిక రంగంలో శీఘ్రంగా వ్యయం సమృద్ధిని పొందించటానికి మా ప్రణాళికలో గట్టి శ్రద్ధ వహించబడింది" అని హామీ ఇచ్చారు. విదేశాల పెట్టుబడి రాబట్టి ఇండియా దాన ధర్మంగా భావించదని, సాంకేతిక సైపుణ్యాన్ని, ఆవశ్యకమైన సాధన సామగ్రులేమా సంపాదించుకోవానికి వ్యాపార సంబంధంగా మాత్రమే దానిని భావిస్తుందని ఆయన గట్టిగా చెప్పారు. "అనేక మంది విదేశీ పెట్టుబడిదారులు తమ ధనం పెరుగుతూండడం కోసం ఇండియాలోనే అట్టే పెట్టుకొన్నారు. పెట్టుబడికి ఇండియా చాలా ఉత్తమ దేశమనడానికి ఇదే సాక్ష్యం" అని ముగించారాయన

పాకిస్తాన్ ఆర్థిక శాఖా మంత్రి ఎస్. ఎం. యూసాయిల్ మాట్లాడుతూ ఇలా అన్నారు: "వర్ధమాన దేశాలలో దారిద్ర్య నిర్మూలన కోసం ప్రయివేటు వ్యాపారాలకు సంపూర్ణావకాశాలు, ఉత్సాహ ప్రోత్సాహాలు కలిగించాలి.

"ప్రయివేటు పెట్టుబడుల వల్ల, వ్యాపారాలవల్ల పాకిస్తాన్‌లో మంచి ఫలితాలు కలిగాయి" అని ఉపన్యాసకులు పాకిస్తాన్‌లో ప్రయివేటు వ్యాపారాల ఉత్సాహ ప్రోత్సాహాలు పొందడానికి పారిశ్రామిక వృద్ధి సంస్థ అద్భుతంగా పని చేసింది.

కొరియా ఇలా అన్నారు: "ప్రయివేటు వ్యాపారాలు, పెట్టుబడి విషయాలలో మా దేశం ఎవరినీ వారించదు. అటువంటి విధానం అనుసరిస్తున్నాము"

కొత్త రైల్వే జోన్‌లో గుంతకల్, గూడూరులను చేర్చాలని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

గుంట

వాణిజ్యభూమి

బొంబాయి మార్కెట్‌లో సూనెగింజల ధర తగ్గుదల

బొంబాయి అక్టోబర్ 6 (ముగింపు ధరలు)

స్టీల్స్ - కాలం అక్టోబర్ 149-50 ఇండియన్ బోర్డ్ 27-18

కెమికల్స్ - బొంబాయి డైయింగ్ 49 20 పెట్రోల్ ఇండియా 47-00 సెంచరీ 542-00 ఇండియా యునైటెడ్ అక్టోబర్ 3-88 ఇండియా యునైటెడ్ బాయిదా 0-68 కోహినూర్ 217-00 సాండర్జ్ 344-00 వ్యవసాయ 158-50

మిల్స్ మనాలిక - అపోలోయునైటెడ్ కమెంట్ కంపెనీ 169-26 కేలాపూర్ మిల్స్ 179-19 బొంబాయి డ్యాన్ పాకర్ 54-00 బి బి సి ఎల్ 1-82 ఇండియన్ కాపర్ 3-04 కేమన్ కెయాన్స్ 412-50, హిందుస్తాన్ మోటార్స్ 15-20, ప్రీమియర్ ఆటో 74-00 ప్రీమియర్ కన్స్ట్రక్షన్ 218-00, ఇండియా 18-92 కాకాలియత్ 20-88 కాకాలోకోమోటివ్స్ 215-00, వోల్టాస్ 201-60 ముకుంద్ బ్రదర్స్ 13-80 భుటాన్ 161-26 కాకామిల్స్ 22-26, ఒరిస్సామెటల్ 11-50 సిమెంట్ పూర్ 15-52, కాకాఅయిల్స్ 43-00, జాన్ చండ్ నగర్ 187-60 ఎమ్కో 214-00,

కాకాకెమికల్స్ లిమిటెడ్ కంపెనీ డివిడెండ్ల ప్రకటన

బొంబాయి అక్టోబర్ 6

ఈ సంవత్సరం జూన్ నెల 30వ తేదీతో అంతమయ్యే సంవత్సరాలకానికి ప్రతి ఒక్క షేరుకు 1 60 డివిడెండ్ చెల్లించాలని కాకాకెమికల్స్ లిమిటెడ్ కంపెనీ డైరెక్టరు సిఫారసు చేశారు

అదే సంవత్సరాలకానికి ప్రతి ఒక ప్రిఫరెన్స్ షేరుకు 7-14 చొప్పున డివిడెండ్ చెల్లించాలనికూడా వారు సిఫారసు చేశారు

యూనిట్ రేటు

బొంబాయి అక్టోబర్ 6

రేపటి రోజున యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ అమ్మకపు రేటు 10 16 తిరిగి కొనుగోలు రేటు 10-00

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాద్ అక్టోబర్ 6

ఈ వారంలో వరుసగా రేటికి కాలం గవరోజు నేడు కూడా హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం ఏమీ జరగలేదు

ముగింపుధరలు (అక్టోబర్ 6)

అల్వాడి వాటాల జాబితా -

కెమికల్స్ ఆయిల్, ఆంధ్రాసాహా 40-00 డి బి ఆర్ 72-60 ఎమ్ ఎస్ కె 1-87 సిరి సిల్క్ 6-62 ఇండస్ట్రీస్ హాహి 30-00 సూర్యలక్ష్మి 10-00 ఎమ్కో గమార్ స్పిన్నింగ్ 10-00 సెకన్ కెమికల్స్ 100-00, తెలంగాణా స్పిన్నింగ్ 10-00 విజయస్పిన్నింగ్ 10-00 ఆంధ్రా కాటన్ 100-00 మదనపల్లి స్పిన్నింగ్ 26

కెమికల్స్ - కెమికల్ అండ్ ఫార్మా టికల్ 15-00 కెమికల్ అండ్ ఫర్టిలైజర్స్ 6-37 ఐడియా కెమికల్ అండ్ సింథటిక్స్ 8-40 కోరమాండల్ ఫర్టిలైజర్స్ 9-12 హిందుస్తాన్ పోలిమర్స్ 100-00 హిందుస్థాన్ పోలిమర్స్ సంతకాగం చెల్లించినది. 75-00

పేపర్స్:-సిర్పూర్ 12-12.

షుగర్స్:-నిజామ్‌సుగర్ 45-00.

ఇంజనీరింగ్స్:- అల్విన్ మెటల్స్ 1-87. మోపెడ్స్ ఇండియా 10-00 ఆంధ్రా ఫౌండ్రీ 10-00.

